RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 344 బుధవారం 16 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## జినోమ్ వ్యాలీతో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు

- పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాలను అందిస్తాం
- కొత్త యూనిట్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ
- హైదరాబాద్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే ఒక ఫార్మా కంపెనీల బ్రాండ్‌గా తీర్చిదిద్దుతాం
- జినోమ్ వ్యాలీ ఎవరూ ఊహించని విధంగా ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది
- ప్రపంచంలో 30 శాతం ఫార్మా ఉత్పత్తులు జినోమ్ వ్యాలీ నుంచే తయారవుతున్నాయి
- లారస్ ల్యాబ్స్, కర్క ల్యాబ్స్ సుమారు 300 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో వందల మందికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల ఉత్పత్తి ప్రారంభించాయని సీఎం రేవంత్ తెలిపారు



హైదరాబాద్ - శామీర్‌పేట జినోమ్ వ్యాలీతో తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాలీలో ఐకోర్ బయాలజిక్స్ కొత్త యూనిట్ కు నేడు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ హైదరాబాద్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే ఒక ఫార్మా కంపెనీల బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. జినోమ్ వ్యాలీ ఎవరూ ఊహించని విధంగా ఉత్పత్తులను ఎగుమతి చేస్తుందని, ప్రపంచంలో 30 శాతం ఫార్మా ఉత్పత్తులు జినోమ్ వ్యాలీ నుంచే తయారవుతున్నాయని తెలిపారు. 30,40 ఏళ్లుగా కృషి చేస్తున్న ఫార్మా పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం, సకల వసతులు కల్పిస్తూ మరిన్ని పెట్టుబడులు వచ్చే - మిగతా 2 లో

### తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రేవంత్ రెడ్డితెలంగాణ వాదన గట్టిగా వినిపించాలి!



2 లో

- తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయదన్న బండి సంజయ్
- కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని వ్యాఖ్య
- ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయి
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి

- ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్
- రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపాటు
- కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని
- పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు



రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని - మిగతా 2 లో

## శుభాంశు శుక్లాకు రేవంత్ రెడ్డి అభినందనలు

- అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపై అడుగుడిన శుభాంశు శుక్లా బృందం
- శుభాంశు ధైర్యం, అంకితభావం స్ఫూర్తిగా నిలుస్తుందన్న రేవంత్ రెడ్డి
- శుభాంశు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్ష
- సాహసోపేతమైన, చారిత్రాత్మక యాక్సియం-4 మిషన్‌ను శుభాంశు శుక్లా బృందం విజయవంతంగా పూర్తి



2 లో

### చివరి క్షణంలో నిమిష ప్రియ

## ఉరిశిక్ష వాయిదా!

- మరికొన్ని గంటల్లో ఉరికంబం ఎక్కాల్సిన కేరళ నర్స్ నిమిష ప్రియకు ఊరట లభించింది
- నిమిష ప్రియ విషయంలో ఫలిస్తున్న విదేశాంగ శాఖ యత్నాలు
- యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష వాయిదా
- బుధవారం (జులై 16) అమలు కావాల్సిన ఆమె ఉరిశిక్షను యెమెన్ ప్రభుత్వం వాయిదా వేసింది
- ఈ కేసులో బాధితురాలికి సాయం చేసేందుకు భారత్ ప్రభుత్వం మొదటి నుంచి తనవంతు ప్రయత్నాలు చేస్తోంది
- బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కోట్ల) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధంగా ఉంది



మరికొన్ని గంటల్లో ఉరికంబం ఎక్కాల్సిన కేరళ నర్స్ నిమిష ప్రియకు ఊరట లభించింది. బుధవారం (జులై 16) అమలు కావాల్సిన ఆమె ఉరిశిక్షను యెమెన్ ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది. యెమెన్ జైలు అధికారులతోపాటు ప్రాసిక్యూషన్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.'ఈ కేసులో బాధితురాలికి సాయం చేసేందుకు భారత్ ప్రభుత్వం మొదటి నుంచి తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. నిమిష, బాధిత కుటుంబాల మధ్య పరస్పర అంగీకరానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా మరింత సమయం ఇవ్వాలని కోరాం. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయి. మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు - మిగతా 2 లో

### ఆయుధాలు ఇస్తే నువ్వు నేరుగా మాస్కోపై దాడి చేయగలవా?



2 లో

- జెలెన్ స్కీని అడిగిన ట్రంప్!
- ఇటీవల ట్రంప్-పుతిన్ మధ్య ఫోన్ కాల్ సంభాషణ
- ట్రంప్ ప్రతిపాదనకు నో చెప్పిన పుతిన్!
- అనంతరం జెలెన్ స్కీతో ట్రంప్ కీలక చర్చలు!
- ఇప్పటిదాకా శాంతి మంత్రం జపించిన ట్రంప్
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తీవ్ర నిరాశాజనకంగా ముగిసిన తర్వాత జెలెన్ స్కీతో ఈ చర్చ
- 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యా ఎగుమతుల కొనుగోలుదారులపై ఆంక్షలు విధిస్తామని బెదిరించడం వంటి పరిణామాలు మాస్కో మొండి వైఖరి కారణం

## శుక్లాను స్వాగతించడంలో దేశంతోపాటు నేనూ చేరతాను

- అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుక్లా- అభినందించిన మోదీ
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి సురక్షితంగా భూమికి తిరిగి వచ్చిన భారత ముద్దుబిడ్డ శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ వెల్‌కమ్
- ఐఎస్ఎస్‌ను సందర్శించిన భారత మొట్టమొదటి వ్యోమగామిగా రికార్డు
- యాక్సియమ్-4 చారిత్రాత్మక మిషన్ ద్వారా అంతరిక్ష యాత్ర పూర్తి చేసుకుని భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి సురక్షితంగా భూమికి తిరిగి వచ్చిన భారత ముద్దుబిడ్డ శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ వెల్‌కమ్ చెప్పారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన భారత మొట్టమొదటి వ్యోమగామిగా రికార్డు నెలకొల్పిన ఆయనను ప్రధాని అభినందించారు. శుక్లా తన అంకితభావం, ధైర్యం, మార్గదర్శక స్ఫూర్తితో బిలియన్ల కలలను ప్రేరేపించారని అన్నారు. ఇది మన సొంత మానవ అంతరిక్ష విమాన మిషన్ అంటే గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుందని పేర్కొంటూ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు."యాక్సియమ్-4 - మిగతా 2 లో

## 'శుభ' స్వాగతం

- సురక్షితంగా పుడమికి చేరుకున్న శుక్లా అండ్ టీమ్
- వెల్‌కమ్ శుక్లా అండ్ కో
- వ్యోమగాములను సేఫ్‌గా భూమికి తీసుకొచ్చిన డ్రాగన్ 'గ్రేస్' క్యాప్సూల్
- అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారత కీర్తి పతాకాన్ని సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా
- శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు కాలిఫోర్నియా తీరంలో సురక్షితంగా ల్యాండ్
- జూన్ 26, 2025న భారత వైమానిక దళ టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించాడు



అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారత కీర్తి పతాకాన్ని సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా పుడమికి తిరిగొచ్చాడు. శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో నుంచి బయల్దేరిన క్రూ డ్రాగన్ 213 'గ్రేస్' క్యాప్సూల్ ఇవాళ అంటే జులై 15న మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది.జూన్ 26, 2025న భారత వైమానిక దళ టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించాడు. 39 ఏళ్ల వయసున్న శుక్లా కు వెళ్లిన తొలి భారతీయుడిగా, 634వ వ్యోమగామిగా ఘనత పొందారు. మరో ప్రత్యేకత ఏంటంటే 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయుడూ ఆయనే. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్ష యాత్రలో - మిగతా 2 లో

## రూ. లక్ష కోట్ల పెట్టుబడులకు 95 సంస్థలు ముందుకు

- ఏపీలో రాబోయే నాలుగేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు
- అధికారులకు మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం
- సంస్థలు త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచన
- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ద్వారా 10 లక్షల ఉద్యోగాలను సృష్టించాలి
- ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు రూ. లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు
- రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించదలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు
- పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృతపరచాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు



ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ద్వారా 10 లక్షల ఉద్యోగాలను సృష్టించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ లక్ష్యాన్ని ప్రకటించారు.రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, జీసీసీలు, డేటా సెంటర్ల స్థాపనకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు రూ. లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలను కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు - మిగతా 2 లో

## ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అఖిలపక్ష సమావేశం



హాజరైన టీడీపీ నాయకులు

- ఎన్నికల విధానాల్లో సంస్కరణ, ఓటరు జాబితాల్లో సంస్కరణలపై చర్చ
- అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన ఈసీ
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఢిల్లీ వచ్చి సమావేశంలో పాల్గొన్న టీడీపీ బృందం
- డూప్లికేట్ ఓటర్లను తొలగించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని పల్లా శ్రీనివాస రావు సూచించారు

సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధానాల్లో సంస్కరణలు, ఓటరు జాబితా సవరణలపై చర్చించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఢిల్లీలో అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరపున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు యాదవ్, టీడీపీ ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లోని లోపాలను సరిచేయాలన్న ఎన్నికల సంఘం లక్ష్యాన్ని స్వాగతించారు. కేంద్ర ఎన్నికల సంఘంపై తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. ఓటరు గుర్తింపులో ఆధార్‌ను ఏకైక ఆధారంగా పరిగణించకూడదని సూచించిన - మిగతా 2 లో

# పల్లె భారతిలో నాబార్డ్ ప్రగతి సేద్యం




హరిత విప్లవానంతరం భారత వ్యవసాయ రంగం ఆధునికీకరణ దిశగా ముందడుగు వేస్తున్న సమయంలో, వ్యవసాయానికి అవసరమైన రుణాల కోసం రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడేవారు. అప్పట్లో దేశంలోని బ్యాంకులన్నీ ప్రైవేటు రంగంలో ఉండటంతో, వ్యవసాయ రంగానికి రుణాల వాటా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థలో ఒక శాతం కంటే కూడా తక్కువగా ఉండేది. ఈ పరిస్థితిని గమనించిన అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, వ్యవసాయ - గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలన్న దృక్పథంతో 1969లో 14 పెద్ద బ్యాంకులను, 1980లో మరో ఆరు బ్యాంకులను జాతీయం చేశారు. బ్యాంకుల జాతీయాకరణ తరువాత, వ్యవసాయ - గ్రామీణ రంగాలను ప్రాధాన్య రంగాలుగా గుర్తిస్తూ, మొత్తం బ్యాంక్ రుణాల్లో కనీసం 40 శాతం ఈ రంగాలకు కేటాయించాలన్న నిబంధనను అప్పటి కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. అంతేకాకుండా, గ్రామీణాభివృద్ధికి మరింత బలమిచ్చే ఉద్దేశంతో 1975లో గ్రామీణ బ్యాంకుల వ్యవస్థను ప్రారంభించింది.భారతదేశంలో వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి రంగాలకు బ్యాంకుల జాతీయాకరణ అనంతరం పెట్టుబడుల కోసం రుణాలు గణనీయంగా పెరిగినా, ఆ రంగాల కోసం ప్రత్యేకంగా సమన్వయం, నియంత్రణ చేపట్టే జాతీయస్థాయి శిఖరాగ్ర బ్యాంకు లేదు. అప్పటివరకు ఆర్బీఐలోని ప్రత్యేక విభాగం వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన రుణాలు, పెట్టుబడులను సమన్వయం చేస్తున్నది. ఈ లోపాన్ని గుర్తించిన ఇందిరాగాంధీ 1982 జూలై 12న రూ. 100 కోట్ల మూలధనంతో జాతీయ వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి బ్యాంకును ముంబయి కేంద్రంగా స్థాపించి, జూలై 15న జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి నాబార్డ్ ప్రస్థానం నానాటికీ విస్తరించి, నేడు 43 సంవత్సరాల ప్రయాణంలో ఒక మహావృక్షంగా రూపాంతరం చెందింది. 2023 - 24 నాటికి నాబార్డ్ వివిధ రూపాల్లో వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తొమ్మిది లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు, రుణాలు అందించింది. దేశవ్యాప్తంగా విస్తృతంగా సేవలందిస్తోంది.సహకార సంఘాల అభివృద్ధిలో నాబార్డ్ పాత్ర అసాధారణమైనది. ఈ బ్యాంకు దేశవ్యాప్తంగా సహకార బ్యాంకులకు అవసరమైన రీఫైనాన్స్ నిధులను అందించింది. తద్వారా సహకార బ్యాంకులు ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు... గ్రామీణ రుణాల పంపిణీకి ప్రధాన కేంద్రాలుగా మారాయి. నాబార్డ్ సమర్థమైన పర్యవేక్షణ, ఆర్థిక మద్దతుతో ఈ సహకార సంఘాలు రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు, వితరణ సేవలు, నిల్వ సదుపాయాలు, సబ్సిడీ విధానాలను అమలుచేశాయి. అంతేకాక, స్వయం సహాయక సంఘాల అభివృద్ధిలో నాబార్డ్ పాత్ర అపూర్వం. 1992లో ప్రారంభించిన స్వయం సహాయక సంఘాలను బ్యాంకులకు అనుసంధానించడం ద్వారా గ్రామీణ మహిళలు సమూహాలుగా ఏర్పడి, బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం సుగమమైంది. నాబార్డ్ శిక్షణ, నిధుల మంజూరు, పర్యవేక్షణతో స్వయం సహాయక సంఘాలు స్థిరమైన ఆర్థిక సంఘాలుగా మారాయి.గ్రామీణ బ్యాంకింగ్‌ను ఆధునికీకరించడంలో నాబార్డ్ కీలకపాత్ర పోషించింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 63వేల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను డిజిటలైజ్ చేయడం ద్వారా, రుణాల మంజూరు, నిల్వ నిర్వహణ, పంట నష్టపరిహారాల లింకేజీ వంటి సేవలన్నీ పారదర్శకంగా అందుబాటులోకి వచ్చాయి. దీంతో ఈ సంస్థలు ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందాయి. నాబార్డ్ దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పీఓ) ఏర్పాటుకు నిధులు, శిక్షణ, మార్కెట్ లింకేజీలతో సహకారం అందిస్తోంది. మధ్యవర్తులపై ఆధారాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా నాబార్డ్ ఈ రంగంలో మార్గనిర్దేశక పాత్ర పోషిస్తోంది. 1995లో ప్రారంభించిన రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఆర్ఐడిఎఫ్) ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో నాబార్డ్ రుణాలు అందించింది. ఈ నిధులతో గ్రామీణ రహదారులు, చెక్‌డ్యామ్‌లు, మార్కెట్ యార్డులు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, శీతల గిడ్డంగులు వంటి మౌలిక వసతుల నిర్మాణం వీలైంది. నీటిపారుదల రంగంలో నాబార్డ్ అందించిన రీఫైనాన్స్ వల్ల చిన్న, మధ్యస్థ సాగునీటి ప్రాజెక్టులు అమలులోకి వచ్చాయి. ఇది సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేసింది. ప్రాంతీయ వ్యవసాయ వ్యాపార ఇన్క్యుబేటర్ కేంద్రాల ద్వారా యువతకు నాబార్డ్ కొత్త అవకాశాలను అందిస్తోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల మద్దతుతో ఏర్పడిన ఈ కేంద్రాలు... యువతకు శిక్షణ, మార్గదర్శకత్వం, మార్కెట్ లింకేజీ వంటి అంశాల్లో సహాయపడుతూ, స్వయం ఉపాధి రంగాన్ని అభివృద్ధి చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తున్నాయి. ఇలా భారత గ్రామీణ అభివృద్ధి చరిత్రలో నాబార్డ్ ఒక కీలక మైలురాయిగా నిలిచింది. వ్యవసాయ రంగానికి నిధుల సమకూర్పు, మౌలిక వసతుల నిర్మాణం, సహకార సంస్థల పునరుద్ధరణ, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక అంశాల్లో నాబార్డ్ పాత్ర ఎంతో అమోఘమైనది. గ్రామీణ బ్యాంకింగ్‌ను డిజిటలైజ్ చేస్తూ, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, వ్యవసాయ స్టార్టప్‌లకు తోడ్పాటుతో నాబార్డ్ గ్రామీణ భారత ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోంది.

# ఆయుధాలు ఇస్తే నువ్వు నేరుగా మాస్కోపై దాడి చేయగలవా?

ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా శాంతి మంత్రం జపించిన ట్రంప్... ఇకపై రష్యాను ఒత్తిడిలోకి నెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి. జులై 4న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో జరిగిన ఒక ప్రైవేట్ సంభాషణలో, అవసరమైన ఆయుధాలు అందిస్తే మాస్కో మరియు సెయింట్ పీటర్స్‌బర్గ్‌లతో సహా రష్యా లోపల దాడులను తీవ్రతరం చేయగలరా? అని ట్రంప్ ప్రశ్నించినట్లు ఓ కథనం వచ్చింది.ఆ కథనం ప్రకారం... రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తీవ్ర నిరాశాజనకంగా ముగిసిన తర్వాత జెలెన్ స్కీతో ఈ చర్చ జరిగింది. కాల్పుల విరమణ చర్చలకు రష్యా నిరాకరించడంపై అమెరికాలో పెరుగుతున్న అసంతృప్తిని ఇది సూచిస్తోంది. రష్యాను నేరుగా ఎదుర్కోవడానికి వెనుకడుగు వేస్తారన్న ట్రంప్ మునుపటి అభిప్రాయానికి ఇది భిన్నమైన వైఖరిగా భావిస్తున్నారు. రష్యన్లకు ఏదో విధంగా బాధ కలిగించి, వారిని చర్చలకు రప్పించడమే ట్రంప్ కొత్త వ్యూహమని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా దీర్ఘ శ్రేణి ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తుందా లేదా అనేది స్పష్టంగా తెలియకపోయినా, రష్యా భూభాగంపై మరింత దూకుడు దాడులకు పాశ్చాత్య దేశాలు, మరియు అమెరికా విధాన రూపకర్తలలో మద్దతు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు కొత్త ఆయుధాలను అందిస్తామని ట్రంప్ బహిరంగంగా ప్రకటించడం, అలాగే 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యా ఎగుమతుల కొనుగోలుదారులపై ఆంక్షలు విధిస్తామని బెదిరించడం వంటి పరిణామాలు మాస్కో మొండి వైఖరి కారణంగానే చోటుచేసుకున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి

ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు.కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా?అని ప్రశ్నించారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్ల క్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమా ండ్ చేశారు.ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

## శుభాంశు శుక్లాకు రేవంత్ రెడ్డి అభినందనలు

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపై అడుగు పెట్టిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సాహసోపేతమైన, చారిత్రాత్మక యాక్సియం-4 మిషన్‌ను శుభాంశు శుక్లా బృందం విజయవంతంగా పూర్తి చేసింది. దీంతో వారికి ప్రపంచవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.శుభాంశు ప్రదర్శించిన ధైర్యం, అంకితభావం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని, భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా ఉంటారని ముఖ్యమంత్రి కొనియాడారు. పైలట్ శుభాంశు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని, దేశానికి మరింత సేవ చేయాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# ‘శుభ’ స్వాగతం

మొదటిపేజీ తరువాయి -

పాల్గొన్న రెండో భారతీయుడిగా శుక్లా రికార్డుకెక్కారు.యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్‌ను జూన్ 25న అంతరిక్షంలోకి ప్రయోగించారు. ఈ మిషన్‌లో శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియొస్కీ, టిబోర్ కాపు పాల్గొన్నారు. భూమి చుట్టూ 28 గంటల ప్రయాణం తర్వాత వ్యోమగాములు బయల్దేరిన స్పేస్‌క్రాఫ్ట్ ISSకు డాక్ అయింది.జూన్ 26న ISSకు చేరుకున్న ఈ నలుగురు వ్యోమగాములు అమెరికా, భారతదేశం, పోలాండ్, హంగేరీ, సౌదీ అరేబియా, బ్రెజిల్, నైజీరియా, UAE, యూరప్ అంతటా ఉన్న దేశాలతో సహా 31 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ మైక్రోగ్రావిటీలో దాదాపు 60 శాస్త్రీయ అధ్యయనాలు, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించారు. వాటిలో భారతదేశం ఇస్రో ద్వారా ఏడు కీలక అధ్యయనాలను ఈ మిషన్‌కు అందించింది.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు విస్తృత పరిశోధనలు జరిపిన అనంతరం నిన్న అంటే జులై 14న సాయంత్రం 4:45 గంటలకు ISSతో క్రూ డ్రాగన్ C213 ‘గ్రేస్’ క్యాప్సూల్ అన్‌డాకింగ్ ప్రక్రియ నిర్వహించారు. పలు ఆర్బిటల్ ప్రక్రియల అనంతరం ఇవాళ మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండ్ అయింది. వెంటనే శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియొస్కీ, టిబోర్ కాపు వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు.అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు ఈ చర్యలు తీసుకోనున్నట్లు ఇస్రో పేర్కొంది. అందుకోసం వారం రోజుల పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచనున్నట్లు తెలిపింది. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వివరించింది.

# శుక్లాను స్వాగతించడంలో దేశంతోపాటు నేనూ చేరతాను

మొదటిపేజీ తరువాయి - చారిత్రాత్మక మిషన్ ద్వారా అంతరిక్ష యాత్ర పూర్తి చేసుకుని భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను స్వాగతించడంలో దేశంతోపాటు నేనూ చేరతాను. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా, ఆయన తన అంకితభావం, ధైర్యం, మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను ప్రేరేపించారు. ఇది మన సొంత మానవ అంతరిక్ష విమాన మిషన్- గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుంది."ఏంటీ గగన్‌యాన్: గగన్‌యాన్ అనేది భారత్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్. ఈ మిషన్? ద్వారా ముగ్గురు వ్యోమగాములను



400 కి.మీ భూమి అత్యల్ప కక్ష్యకు పంపించడమే ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ‘గగన్‌యాన్’ మిషన్‌కు ముందుగా శుక్లా చేసిన ‘యాక్సియం మిషన్ 4’ ప్రయాణం ఒక ముఖ్యమైన ఎక్స్‌పీరియన్స్‌ను అందించడంలో తోడ్పడుతుంది.యాక్సియమ్ మిషన్‌లో శుక్లా పాత్ర: నాసా చేపట్టిన ‘యాక్సియమ్ మిషన్ 4’ ప్రయోగంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సైతం భాగస్వామిగా మారింది. శుభాంశు శుక్లా ఈ అంతరిక్షయానం భారత అంతరిక్ష ప్రయాణంలో కీలక మైలురాయిని సూచిస్తుంది. ఇస్రో ‘గగన్?యాన్’ మిషన్?లో భాగంగా భాగంగా శుక్లా ‘యాక్సియమ్ మిషన్ 4’కు ఎంపికయ్యారు. ఈ మిషన్‌లో భాగంగా స్పేస్‌ఎక్స్ సంస్థ అభివృద్ధి చేసిన డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌కు పైలట్‌గా వ్యవహరించారు.

# చివరి క్షణంలో నిమిష ప్రియ ఉరిశిక్ష వాయిదా!

మొదటిపేజీ తరువాయి -

యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారు' అని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి.ఇక ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరపుతున్నారు. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కోట్ల) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధంగా ఉంది. ఇందుకు వారు అంగీకరిస్తే నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.

అసలేమిటీ కేసు

కేరళ పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష నర్సు కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. 2011లో థామస్‌ను వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలనుకొన్నారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష, థామస్ జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకొన్నారు. వారు అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. కొన్నేళ్ల తర్వాత ఆమె భర్త, కుమార్తె కేరళకు వచ్చేశారు. నిమిష యెమెన్‌లోనే ఉంటూ సెంటర్‌ను కొనసాగించారు.ఈ సమయంలో మెహది- నిమిష ప్రియను తన భార్యగా పేర్కొంటూ వేధింపులకు గురిచేస్తూ ఆమె పాస్‌పోర్టు లాక్కొన్నాడు. అతడిపై 2016లో ప్రియ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోయేసరికి, 2017లో మెహదికి మత్తు మందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని ఆమె భావించింది. మోతాదు ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పడేసింది. అక్కడి నుంచి సౌదీకి పారిపోతుండగా ఆమెను అరెస్టు చేశారు. ఈ కేసులో 2020లో ఆమె ఉరిశిక్ష విధించగా, 2023లో చివరి అప్పీల్‌ను యెమెన్ ప్రభుత్వం తిరస్కరించింది. ప్రస్తుతం నిమిష ప్రియ యెమెన్ రాజధానిలోని సనా జైలులో ఉంది.

# ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అఖిలపక్ష సమావేశం

మొదటిపేజీ తరువాయి -

టీడీపీ, 11 రకాల గుర్తింపు పత్రాలను అంగీకరించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని స్వాగతించింది.

**ఆధునిక సాంకేతికత వినియోగం, డూప్లికేట్ ఓట్ల తొలగింపు**

డూప్లికేట్ ఓటర్లను తొలగించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని పల్లా శ్రీనివాస రావు సూచించారు. ప్రతి ఓటరుకు ప్రత్యేక డోర్ నంబర్ కేటాయించడం ద్వారా డేటా చోరీని నిరోధించి, యూనిక్ ఓటర్ ఐడెంటిటీని సృష్టించవచ్చని ఆయన పేర్కొన్నారు.

**పౌరసత్వ నిర్ధారణపై సుప్రీంకోర్టు తీర్పు ప్రస్తావన**

ఓటరు జాబితా పరిశీలనలో ఎన్నికల సంఘానికి ప్రత్యేక హక్కులు ఉన్నప్పటికీ, పౌరసత్వ నిర్ధారణ వారి అధికార పరిధిలో లేదని, 1995 సుప్రీంకోర్టు లాల్ బాబు హుస్సేన్ కేసు తీర్పును ఆయన గుర్తు చేశారు. అభ్యంతరాలు లేవనెత్తిన వారే ఆధారాలు సమర్పించాలని, ఆధారాలు చూపలేకపోయినంత మాత్రాన ఓటర్ల హక్కును రద్దు చేయడం సరికాదని స్పష్టం చేశారు.

**బీహార్‌లో తొలగింపు ప్రక్రియపై ఆందోళన**

బీహార్‌లో ఓటర్ల తొలగింపు ప్రక్రియ కారణంగా గందరగోళం నెలకొందని, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం, ఆధార్ ఉన్నా ఇతర పత్రాలు లేని వారు ఎక్కువగా ఉండటం వల్ల నిజమైన ఓటర్లు తొలగింపుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో సుమారు 3 కోట్ల మంది ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం ఆర్టికల్ 326కు విరుద్ధమని, గుర్తింపు పత్రాలు లేని వారు భారతీయులేనని నిర్ధారించే బాధ్యత ప్రభుత్వ సంస్థలదేనని ఆయన అన్నారు.

**టీడీపీ సిఫార్సులు...**

టీడీపీ తరఫున పల్లా శ్రీనివాస రావు, ఓటర్లకు అన్యాయం జరగకుండా న్యాయపరమైన, పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ముఖ్యంగా:

డ్రాఫ్ట్ ఓటరు జాబితాలను అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలి.

ఫీల్డ్ లెవెల్ అధికారుల నియామకంలో పారదర్శకతను నిర్వహించాలి.

వాలంటీర్ వ్యవస్థలు, మొబైల్ వాహనాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పత్రాల సేకరణకు ప్రభుత్వం సహాయం అందించాలి.

వాట్సాప్ హెల్ప్‌లైన్లు, వార్డు స్థాయి సమస్యా పరిష్కార విధానాలు సమర్థవంతంగా పనిచేయాలి.

పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులను అన్ని దశల్లో భాగస్వామ్యం చేయాలి.

ప్రతి పౌరుని ఓటు హక్కును కాపాడేందుకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలి.

బూత్ లెవెల్ అధికారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.250 ప్రోత్సాహకాన్ని పెంచాలి. బూత్ లెవెల్ ఏజెంట్లు, బీఎల్వోలు సమన్వయంతో పనిచేస్తే పని మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతుంది.

ఈ సమావేశంలో తెలుగుదేశం తరఫున పల్లా శ్రీనివాస రావుతోపాటు పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, శబరి, కూన రవికుమార్, జ్యోత్స్న పాల్గొన్నారు.

# రూ. లక్ష కోట్ల పెట్టుబడులకు 95 సంస్థలు ముందుకు

మొదటిపేజీ తరువాయి - విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించగా, ఈ సంస్థలు త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని లోకేశ్ సూచించారు.ఇటీవలి బెంగళూరు పర్యటనలో ఏఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు ఎంఓయూలు కుదుర్చుకున్నాయని, వీటి ద్వారానే యువతకు 35,000 ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎంఓయూలు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.

**త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం**

రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. దీంతో పాటు విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐబీఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించదలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్‌ల సేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్‌ల వినియోగంపై నెలకు ఒక జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.

**మనమిత్ర సేవలు మరింత సులభతరం**

పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృతపరచాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మొత్తం 702 సేవలలో 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కుల ధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్ని రకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్‌తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలోని 45,000 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి స్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్‌పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటీ అండ్ సీ స్పెషల్ సెక్రటరీ సుందర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజీఎస్ సీఓ ప్రకార్ జైన్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రేవంత్ రెడ్డి తెలంగాణ వాదన గట్టిగా వినిపించాలి!

మొదటిపేజీ తరువాయి - ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరగనున్న సమావేశంలో తెలంగాణ వాణిని బలంగా వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపు వచ్చింది. రేపు ఈ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం చేయదని ఆయన అన్నారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని ముఖ్యమంత్రి వివరించాలని సూచించారు. కరీంనగర్‌లో పర్యటించిన బండి సంజయ్ మాట్లాడుతూ, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతమని తేలితే, కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు.బీసీలలో ముస్లింలను కలపడం సరికాదని ఆయన అన్నారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించబోమని, కానీ బీసీల్లో ముస్లింలను కలిపితే మాత్రం అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలుపుతూ అన్యాయం చేస్తోందని, బీసీ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.

# జినోమ్ వ్యాలీతో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు

మొదటిపేజీ తరువాయి -విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. లారస్ ల్యాబ్స్, కర్క ల్యాబ్స్ సుమారు 300 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో వందల మందికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల ఉత్పత్తి ప్రక్రియలను ప్రారంభించాయని గుర్తు చేశారు.ప్రపంచ ఫార్మా దృష్టిని ఆకర్షించేందుకు జినోమ్ వ్యాలీని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామన్న సీఎం ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేసి ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అందుకే, ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టే ఆలోచనలు విస్తృతంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు.పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రాయితీలు, అనుమతులను మంజూరు చేయడం వంటి సానుకూల వాతావరణం కల్పిస్తామని చెప్పారు.శామీర్‌పేట్ జినోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ కొత్త యూనిట్‌కు ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , వివేక్ వెంకటస్వామి , శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి , ఐకార్ మేనేజింగ్ డైరెక్టర్ సూదిని ఆనంద రెడ్డి తో పాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైనెస్సెలతో పాటు ఇతర రంగాల్లో పెట్టుబడులతో ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. "ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక రంగం భారత్ వైపు దృష్టి సారించగా, అందుకు అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నాం. బల్క్ డ్రగ్స్, వాక్సిన్ల తయారీలో ప్రపంచంలోనే తెలంగాణకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే ఇక్కడి పారిశ్రామిక వేత్తల కృషి ఎంతో ఉంది. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని బయపెడుతున్న సమయంలో జినోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సీన్లు తయారు చేసి దాదాపు వంద దేశాలకు సరఫరా చేసిన సందర్భం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. ఈరోజు దేశంలో 33 శాతం వ్యాక్సీన్లు తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతుండగా, 40 శాతం మేరకు బల్క్ డ్రగ్స్ ఉత్పత్తు చేస్తున్నామంటే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టిన వారు ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. ఈ మధ్య కాలంలో బయో, ఫార్మసీ రంగంలో కూడా ప్రపంచంలోని అత్యాధునిక విధానాలు అవలంభిస్తున్న పరిశ్రమలను ఆహ్వానించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.జినోమ్ వ్యాలీ పెట్టుబడు దారులకు స్వాగతం పలుకుతున్నాం. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందిస్తుంది. మీ మద్దతు కావాలి. పెట్టుబడులు పెట్టండి.."అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో మంత్రి శ్రీధర్ బాబు ఐకార్ లోగో ఆవిష్కరించగా, మంత్రి వివేక్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 16 - 07 - 2025

## ప్రభుత్వ భూ సేకరణ న్యాయవాదిగా ఎం ఏ రహీం రాజీనామా

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ జూలై 15.:** ప్రభుత్వ భూ సేకరణ న్యాయవాదిగా ఎం ఏ రహీం రాజీనామా చేశారు.మంగళవారం కలెక్టర్ కు రాజీనామా లేఖను అందించారు. సందర్భంగా మాట్లాడుతూ, తన వ్యక్తిగత కారణాలవల్ల పదవీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భువనగిరి జిల్లా కోర్టులు గతంలో అనేక ప్రభుత్వ కేసులను వాదించి తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



**ముధోల్:15జూలై(తెలంగాణ సేన న్యూస్) :** మండలంలోని కారేగాం పెట్రోల్ బంక్ ముందు ట్రాక్టర్ ,మహేం ద్ర సుప్రో(ఆటో)లు మంగళవా రం ఢీకొనడంతో పలువురికి గాయాలైనట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ముధోల్ నుండి అబ్దుల్లాపూర్ గ్రామానికి వరి నాట్లు వేయటా నికి మహీంద్ర సుప్రో (ఆటో) వెళ్తుండగా కారేగాం పెట్రోల్ బంక్ వద్ద ముందు ట్రాక్టర్ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్ వేయకుండా తిప్పడంతో ముధోల్ నుండి వస్తున్న ఆటో ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న బొగ్గులోల ఎల్లప్ప, అనిత, స్వరూప,శిల్ప, రజితకుతీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. బొగ్గులోల్ల హన్మండ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కు ని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజలకు సత్వర సేవలు అందించాలి

### బీబీనగర్ పోలీస్ స్టేషన్ సందర్శనలో

### రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్,** జూలై 15 : ప్రజలకు అందుబాటులో సత్వర సేవలు అందించాలి అని, అప్పుడే ఫ్రెండ్లీ పోలీస్ కు గుర్తింపు లభిస్తుందని, రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు స్పష్టం చేశారు. భువనగిరి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి,తో కలిసి మంగళవారం బీబీనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి స్నేహపూర్వకంగా సేవలు అందించాలని తెలిపారు.నిజాయితీతో ప్రజలకు సత్వర సేవలందించి స్నేహపూర్వకంగా మెలగడం ముఖ్యమని సూచించారు.పర్యటన సందర్భంగా, పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షించారు, సిబ్బందితో సంభాషించారు సత్వర సేవలు అందించడం ప్రజా-స్నేహపూర్వక పోలీసింగ్ ప్రాముఖ్యతను బోధించారు. ఎస్సై స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్మరుల ను అభివృద్ధి వైపు నడిపించాలి

### జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్

### రామన్నపేట మండల కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు





**భువనగిరి ప్రతినిధి తెలంగాణ న్యూస్ జూలై 15 :** కుమ్మరుల ను అభివృద్ధి వైపు నడిపించాలి అని, జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం రామన్నపేట లో కుమ్మరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, హక్కుల సాధన కోసం నిరంతరం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కుమ్మరుల ను చైతన్య పరుస్తూ, ముందుకు సాగాలని కోరారు. సందర్భంగా రామన్నపేట మండల కుమ్మరుల సంఘం అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు, కో కన్వీనర్ కొయ్యకూరి సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు మండల సభ్యులుగా సిలివేరు సురేష్ స్వామి, పూసుకూరి నాగరాజు, తాడూరు జంగయ్య, రాచకొండ నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కమిటీని అభినందించారు. కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ , జిల్లా సభ్యులు తాడూరు ఆంజనేయులు, డిసిఎం, తాడూరు గణేష్, రామన్నపేట కుమ్మరి సంఘం సభ్యులు కుల పెద్దలు సభ్యులు ,ఇతర వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దద్దరిల్లిన మహబూబాబాద్ కలెక్టరేట్

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడి

### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన జూలై 15: ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు,జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మహబుబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేనియెడల దశలవారీగా ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఎస్ఎఫ్ఐ,నేతలు,డిమాండ్, చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు పోలీసుల మధ్య తోపులాట, జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సహయ కార్యదర్శి నిక్షిప్త, జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, కొలిపాక వీరేందర్, పెద్దపులి బాసు, ఉదయ్, పవన్,మహేష్ ,వరుణ్ ,వంశీ ,యాకన్న తదితరులు పాల్గొన్నారు

## అంధకారంలో గుర్రాల దండి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 15. :** గుర్రాల దండి గ్రామంలో వీధిలైట్లు లేక అంధకారంతో అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బీబీనగర్ మండలం గుర్రాల దండి గ్రామంలో ఒక్క వీధిలైటు లేక గ్రామం మొత్తం అంధకారంగా క్రిమి కీటకాలు విష సర్పాల తో సహవాసం చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. నానా అవస్థలు పడుతున్న ప్రజల ను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని తెలిపారు.జిల్లా కేంద్రానికి కేవలం 10 కిలోమీటర్ దూరంలో ఉండి కూడా అభివృద్ధిని నోచుకోని దౌర్భాగ్యస్థితిలో ఉన్నామని, వెంటనే సంబంధిత అధికారులు పట్టించుకోని గుర్రాల దండి గ్రామంలో వీధిలైట్ల ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది జైలు,వెయ్యి జరిమానా

**రాజన్న సిరిసిల్ల,జూలై 15 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్)** : సిరిసిల్ల అంబికానగర్‌కు చెందిన కొండా రంజిత్‌కు దొంగతనం కేసులో ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించారు. ఈ విషయాన్ని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం అంబికానగర్‌కు చెందిన అడేపు రాజేంద్రప్రసాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన పిల్లలు అమెరికాలో ఉన్నందున, 2023 ఏప్రిల్ 25న వారిని చూడటానికి అమెరికా వెళ్లారు. ఇల్లు ఖాళీగా ఉండకూడదని భావించి కొండా రంజిత్‌కు కిరాయికి ఇచ్చారు. రాజేంద్రప్రసాద్ 2023 జూలై 25న అమెరికా నుండి కరీంనగర్‌కు తిరిగి వచ్చి అక్కడే ఉన్నారు. అనంతరం 2023 జూలై 29న ఉదయం 11 గంటలకు సిరిసిల్లలోని అంబికానగర్ ఇంట్లో చూసేసరికి, ఇంట్లో ఉన్న సోనీ టీవీ, హెచ్‌పీ గ్యాస్ సిలిండర్,



సబ్మెర్సిబుల్ మోటార్‌ను కొండా రంజిత్ దొంగతనం చేసినట్లు గుర్తించారు.దీనిపై రాజేంద్రప్రసాద్ సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై పి శ్రీనివాస్ రావు కేసు నమోదు చేశారు. విచారణ అధికారి అయిన సీఐ ఉపేందర్ నిందితుడు కొండా రంజిత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, సీఎంఎస్ ఆర్.ఎస్.ఐ. శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ ఎనిమిది మంది సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుముల సందీప్ వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్, నిందితుడు కొండా రంజిత్‌కు ఒక సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.

## మైనర్ బాలికకు గర్భస్రావం కావడానికి (అబార్షన్)

## మందులు విక్రయించిన మెడికల్ షాప్ యజమానిపై కేసు నమోదు, రిమాండ్ కు తరలింపు

- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
- మెడికల్ షాప్ నిర్వాహకులకు వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి హెచ్చరిక

**వేములవాడ,జూలై 15 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్)** :మైనర్ బాలికకు గర్భస్రావం(అబార్షన్) అయ్యేలా మందులు విక్రయించిన మెడికల్ షాప్ యజమానిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఓ మైనర్ బాలికను సిరిసిల్లకు చెందిన ఓ యువకుడు ప్రేమ, పెళ్లి పేరుతో అట్టి మైనర్ బాలికను శారీరకంగా వాడుకొగా అట్టి బాలిక గర్భం దాల్చగా అట్టి గర్భం పోవడానికి సిరిసిల్ల పట్టణానికి చెందిన గీతాంజలి మెడికల్ షాప్ యజమాని నల్లా శంకర్ ను ఆశ్రయించి ఒక మైనర్ బాలికకు గర్భం పోవడానికి మందులు ఇవ్వమనగా అట్టి గీతాంజలి షాప్ ఓనర్ చట్ట వ్యతిరేకంగా ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా గర్భం పోవడానికి మందులు ఇవ్వగా అట్టి మందులను వేసుకున్న మైనర్ బాలికకు గర్భ స్రావం అయినది. ఈ విషయంపై కేసు నమోదు చేసి గతంలో అట్టి యువకుడిని మే 30న అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరియు చట్ట వ్యతిరేకంగా మైనర్ బాలికకు గర్భం పోవడానికి మందులు ఇచ్చిన గీతాంజలి మెడికల్ షాప్ ఓనర్ నల్ల శంకర్ ను 12- 07- 2025 రోజున రిమాండ్ కు తరలించనైనది.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే చర్యలు తప్పవు.ఈ సందర్భంగా ఏ.ఎస్పీ గారు మాట్లాడుతూ డాక్టర్ పిస్క్రిప్షన్ లేకుండా మరియు చట్టానికి వ్యతిరేకంగా మెడికల్ షాప్ నిర్వాహకులు ఎవరైనా మందులు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మందులు విక్రయిస్తున్న తరుణంలో నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే వారినీ ఉపేక్షించేది లేదని తెలిపారు.

# విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వ చెలగాటం

- కంచర్ల రవి గౌడ్ డిమాండ్

నల్గొండ జిల్లా ముదిగొండలో ఫుడ్ పాయిజన్ ఘటనపై చర్యలు తీసుకోవాలని ఆందోళన...




**రాజన్న సిరిసిల్ల,జూలై 15 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్)** : నల్గొండ జిల్లా ముదిగొండ ఆశ్రమ పాఠశాలలో ఇటీవల జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు.గత 20 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 90 మంది గురుకుల విద్యార్థులు మృతి చెందడం అత్యంత బాధాకరమని కంచర్ల రవి గౌడ్ అన్నారు. “ఇంకా ఎంత మంది విద్యార్థులను బలిగొంటారు?” అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్వయానా ముఖ్యమంత్రి నెలకు ఒకసారి గురుకులాలను పర్యవేక్షించాలని చెప్పారని, కానీ ఆయన మాటలు నీళ్లమూటలయ్యాయని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనను గుర్తు చేశారు.ఇటీవల పలు గురుకులాల్లో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని రవి గౌడ్ పేర్కొన్నారు. తమ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆశతో గురుకులాలకు పంపిస్తే, వారికి ఏమవుతుందోనని తల్లిదండ్రులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం గురుకులాలను దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీర్చిదిద్దిన ఘనత దక్కిందని గుర్తు చేసిన కంచర్ల రవి గౌడ్, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌కు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముద్దం అనిల్ గౌడ్, వడ్లూరి సాయి సూర్య, ఎస్.కె అఫ్రోజ్, కాసార్ల శ్రీనివాస్, నక్క జోహెల్, అక్రమ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి...

- సిరిసిల్లలో ఘనంగా సైకిళ్ల పంపిణీ.. ప్రతి ఏటా కొనసాగింపు, త్వరలో ‘మోదీ కిట్స్’ పంపిణీ
- చిన్నప్పుడు కిరాయి తీసుకుని సైకిల్ తొక్కేవాణ్ని..పేద కుటుంబం నుండి ఈ స్థాయికి చేరుకున్నా..
- ఇకపై ప్రతి ఏటా సైకిళ్లను పంపిణీ చేస్తా.. త్వరలోనే ఎల్ కేజీ పిల్లలకు ‘మోదీ కిట్స్’ అందజేస్తా..
- సిరిసిల్లలో సైకిళ్ల పండుగ షురూ.. మోదీ గిఫ్ట్ పేరుతో టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేసిన బండి సంజయ్..
- హాజరైన కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు..
- సైకిళ్లు తీసుకున్న విద్యార్థుల్లో పెల్లుబికిన సంతోషం
- విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించిన బండి సంజయ్
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**రాజన్న సిరిసిల్ల,జూలై 15 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్)** : చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదగారని, అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి సైకిళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ విద్యా, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు.విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిల్స్ అందించామని అన్నారు.నాణ్యమైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని అన్నారు.రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీఎస్ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని అన్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు.యూపి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగారని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకోవాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తుందని, 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తుందని, ఏకలవ్య పాఠశాలలు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా పని చేస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలనిఅన్నారు.ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి సైకిల్స్ పంపిణీ చేస్తున్నారని అన్నారు. చిన్నతనంలో సర్వ శిక్షా అభియాన్ లో చదువుకునే రోజుల్లో తాను పడిన ఇబ్బందులు విద్యార్థులకు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.మోడీ గిఫ్ట్ పేరిట అందిన సైకిల్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రోడ్డు పై జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఎస్ఆర్. ట్రస్ట్ తరపున విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఎటువంటి కెరియర్ ఆప్షన్స్ ఉంటాయో తెలుసుకునేందుకు వీలుగా పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి సిరిసిల్ల జిల్లాలో 4 వేల సైకిళ్ళ పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. విద్యా సంవత్సరం సిరిసిల్ల జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ విద్యార్థులకు ఎంపీ మంచి సైకిల్స్ అందించారని, వర్షా కాలంలో రోడ్లు స్కిడ్ అధికంగా అవుతాయని, విద్యార్థులు జాగ్రత్తగా నడపాలని అన్నారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించి కొంత దూరం సైకిల్ సవారీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 16 - 07 - 2025

# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన సిద్ది నవీన్

- కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుండి
- పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి ఉన్నతమైన పదవులు
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల పార్టీ
- డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్యవైశ్య యువ నాయకుడు సిద్ది నవీన్ ఇటీవల బీజేపీ లో చేరారు. మంగళవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సిద్ది నవీన్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని, ఇతర పార్టీ నాయకులు మాటలన్నీ పార్టీలు మారడం మానుకోవాలని, పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకి ఉన్నతమైన పదవులు లభిస్తాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, భద్రయ్య,నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, గంగిశెట్టి వెంకటేశం,ఉమేష్, కన్న యాదవ్, ప్రేమ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అనిల్ రెడ్డి



**మేడ్చల్, తెలంగాణసేన :** మేడ్చల్ నియోజకవర్గం తుర్కపల్లి జీనోమ్ వాలీ లోని ఐకార్ బయాలజీ సంస్థ కంపెనీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి, మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,కాంగ్రెస్ పార్టీలో ఓపికతో ఉన్నవారికి తప్పకుండా పదవులు వస్తాయని,రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో యువతకి అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు అని తెలిపారు

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి

మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన** :చెన్నారావుపేట మండల నూతన బిఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చెయాలని కోరారు..మండల పార్టీ అధ్యక్షులు: బాల్నే వెంకన్న గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ :- అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్,మండల అధికార ప్రతినిధి:- కంది కృష్ణ చైతన్య రెడ్డి ప్రధాన కార్యదర్శులు:- భూక్య రవీందర్ నాయక్, మాదారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు :- కుసుమ నరేందర్, చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, బానోతు గణేష్, నమిండ్ల సురేష్.. కార్యదర్శి:- సాదు నర్సింగరావు ప్రచార కార్యదర్శి :-భూక్య కిషన్ సహాయ కార్యదర్శి:-బానపురం రాజు

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో లింగాపురం గ్రామానికి చెందిన రాజబోయిన రాజుకుమార్ 23000,తొర్రి అనిల్ 19000,జూలూరి వీర సోమయ్య 19000,రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారులకు అందించడం జరిగింది.

# క్షేత్రస్థాయిలో త్వరితగతిన రెవెన్యూ దరఖాస్తుల విచారణ

రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లతో సిసిఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 15.** : క్షేత్రస్థాయిలో రెవెన్యూ దరఖాస్తుల విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని సి సి ఎల్ ఏ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ లతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు ల పురోగతి పైన సమీక్షించారు. సందర్బంగా మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు లకు త్వరితగతిన పరిష్కారం కొరకు సిబ్బంది ని నియమించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తు లను పరిష్కరించాలన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. సరైన సమాచారం అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సంబంధిత అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## బాసర మండల కేంద్రంలో ఘనంగా బోనాల పండగ వేడుకలు



**బాసర:జూలై 15:తెలంగాణ సేన న్యూస్** : అత్యంత భక్తి శ్రద్ధలతో మేళా తాళాల మధ్య అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామస్థులు. మేళా తాళాల మధ్య నృత్యాలు చేస్తూ సంతోషంగా అమ్మవారికి బోనాలు సమర్పించిన పద్మశాలి సంఘం సభ్యులు. బాసరలో ప్రధాన విదుల గుండా నృత్యాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న పద్మశాలి సభ్యులు.వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల ఇంటిల్లి పాలిట ఆనందాలు వెల్లువిరవాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# వాహనాల వేలం

**మహబూబాబాద్ తెలంగాణ సేన** :తేదీ 17.07.2025 గురువారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేయబడుతుంది. ఈ వాహనాలు వివిధ కేసులలో అనగా నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి ఒక అశోక్ లేల్యాండ్ వాహనం, ఒక ఆటో, 8 రోడ్ వర్తి ద్విచక్ర వాహనాలు మిగతా స్క్రాప్ ద్విచక్ర వాహనాలు కలవు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు. వాహనాలకు వేలంలో పాల్గొనే వారు వాహనం ధరలో సగం రూపాయలను ఈఎండిగా, ఒక్కొక్క వాహనానికి విడివిడిగా గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా మనవి

# వివాహేతర సంబంధంతో భర్తను హత్య ముగ్గురు నిందితుల అరెస్ట్

వివాహేతర సంబంధం కలిగిన స్వాతి తన ప్రియుడితో కలిసి శ్రీవస్థపుల స్వామిని పథకం ప్రకారం హత్య

రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 15.** : అక్రమ సంబంధంతో భర్తను హత్య చేయించిన సంఘటన కు సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు మాట్లాడుతూ, ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన శ్రీ వస్థవుల స్వామి, భువనగిరిలో సోనాలి ట్రాక్టర్ షోరూంలో మేనేజర్ గా పనిచేస్తూ ,పని ముగించుకున్న తర్వాత తన బైక్ పై ఇంటికి వెళుతున్న క్రమంలో 11:15 నిమిషాలకు రాయగిరి - మోత్కూరు రోడ్డులో కాటేపల్లి గ్రామ శివారులో మారుతి స్విఫ్ట్ టీఎస్ 30 ఈ 5035 అద్దె కారుతో ఢీ కొట్టించి హత్య చేయించారని,120 గజాల దూరం తీర్చుకుంటూ వెళ్లడంతో మృతుడు అక్కడికక్కడే మరణించగా అతని వెనకాల కూర్చున్న ప్రయాణికుడు వీరబాబు కు తీవ్ర గాయాలతో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుడి భార్య వస్థావుల స్వాతి, తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామానికి చెందిన గుంటి సాయికుమార్ తో అక్రమ సంబంధం ఏర్పరచుకొని హత్యకు కుట్ర చేసినట్లు పోలీసులు వెల్లడించారు. గుంటి సాయికుమార్ స్వాతి లకు 2017బి 18 ఎదురుగా దుకాణంలో పనిచేస్తున్నప్పుడు ఏర్పడ్డ పరిచయం అక్రమ సంబంధానికి దారితీస్తుందని తెలిపారు. 2024 ఫిబ్రవరిలో వివేహేత్ర సంబంధాన్ని పెంచుకున్నారని స్వాతి భర్త మృతుడు శ్రీవస్థవ స్వామి మరో స్త్రీ తో అక్రమ సంబంధం పెట్టుకొని నన్ను వేధిస్తూ హింసిస్తున్నారని ఆ క్రమంలోని తన ప్రియుడితో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలినట్లు తెలిపారు.కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా మరో వ్యక్తి పరారీ లో ఉన్నారని అందులో ఏ 1 తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గుంటి సాయికుమార్ , ఏ 2 మృతుడి భార్య శ్రీ వస్థవ స్వాతి, ఏ 3 ఆత్మకూరులో చెందిన పొట్టపాక మహేష్ ల ను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరచగా భువనగిరి పట్టణం తాతా నగర్ కు చెందిన ఏ 4 చీమల రామలింగ స్వామి పరారీలో ఉన్నట్లు తెలిపారు. మృతుడు స్త్రీవస్తుల స్వామి భార్య అతని బంధువైన సవితతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు అని ఏ 1 గుంటి సాయికుమార్ ఏ 3 పొట్టి పాక మహేష్ తీవ్రంగా ఆగ్రహాన్ని కారణమైంది ఎటు స్వాతి తన భర్తతో తన వ్యవహారం గురించి మాట్లాడినప్పుడు అతను ఆమెను మానసికంగా,శారీరకంగా వేధించాడని ముఖ్యంగా ఇటీవల నెలలో ఆమెను వేధింపులు భరించలేక భువనగిరి నుండి ఇంటికి తిరిగి వస్తుండగా నిందితులు తమ ప్రణాళిక అమలు చేశారు అని , గుంటి సాయికుమార్ పరారీలో ఉన్న ఏ 4 సహాయంతో మారుతి స్విఫ్ట్ కారు అద్దెకు తీసుకొని

పల్సర్ మోటార్ సైకిల్ నడుపుతున్న బాధితుడిని ఢీ కొట్టారని ప్రారంభంలో కుల సమాచారం అస్పష్టంగా ఉండటం వల్ల ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రయోగించలేదు అయితే నిందితుడు ఒప్పుకోలు తర్వాత ఎస్సీ ఎస్టీ పిఓఏ చట్టం కింద సంబంధిత సెక్షన్ ఇప్పుడు జోడించబడ్డాయి అన్నారు. యాదాద్రి డివిజన్ ఏసిపి నేతృత్వంలో పోలీసు బృందాలు గా ఏర్పడి ఉన్నవారిని వారి ఇండ్ల నుండి అరెస్టు చేసి మూడు సెల్ ఫోన్లు బైక్ సొత్తును స్వాధీన పరుచుకున్నారు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కోసం కోర్టు నువ్వు హాజరు పరిచినట్లు తెలిపారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు భువనగిరి జోన్ డీసీపీ అక్షంక్ష్ యాదవ్ ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సిఐ శంకర్ ,మోటకొండూర్ పిఎస్ హెచ్ ఓ ఉపేందర్ బృందాలు గా ఏర్పడి పీఎస్ కు చెందిన సిహెచ్ యాదగిరి ,కే మధు ,వై సంతోష్ రెడ్డి, వి జాన్ రెడ్డి ,బి వినోద్ కుమార్ ,ఎం వెంకటేష్, ఎల్ విష్ణు లత మోటకొండూరు పిఎస్ కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. వారి వద్ద నుంచి మూడు మొబైల్ ఫోన్లు హోండా షైన్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.

# భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలి

ఈనెల 23 24 తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు

అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి నాగయ్య ఆర్ వెంకట్ రాములు

బిబీనగర్ లో చేతలపెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తె. వ్య. కా. సం.రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 15.** : భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి, పేదలు సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం బీబీనగర్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు మండలాలు, మూడు పట్టణాలలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి , సేద్యం చేసుకుంటున్నా ప్రభుత్వం భూములకు పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని అన్నారు.హెచ్ఎండిఏ పేరుతో నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ చౌటుప్పల్, పోచంపల్లి, బీబీనగర్, బొమ్మలరామారం, భువనగిరి మండలలో నిషేధాన్ని పెట్టడం తో అప్పటికే అనేకమంది పేదలు ఆయా మండలల లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ప్రజా ప్రతినిధులకు మండల ,జిల్లా స్థాయి అధికారులకు పలుమార్లు మొర పెట్టుకున్న స్పందన కరువైంది అన్నారు. పట్టాదారు పాసు బుక్కుల కోసం దరఖాస్తులు చేసుకున్న సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం , కొత్త జిల్లాలు ఏర్పడిన నేటికీ పేదలు సాగు చేసుకుంటున్న భూములకు మాత్రం పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి , ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న వారందరికీ వెంటనే పట్టాదారు పాసు.బుక్కులు ఇవ్వాలని పేర్కొన్నారు.బీబీనగర్ లో ఈనెల 23,24 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములు పేదలకు పంచి పట్టా సర్టిఫికెట్ లు ఇవ్వాలని, గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ, చేపట్టబోయే ఉద్యమాన్ని గురించి చర్చిస్తామని అని అన్నారు. సమావేశాలకు ముఖ్య అతిథిగా ,ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్ రాములు పాల్గొననున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, బొయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, బొడ్డు కిషన్, మెతుకు అంజయ్య, గాడి శ్రీనివాస్,మానే సాలయ్య, ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**తెలంగాణసేన :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం (కైలాసపురం)శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఆషాడమాసం మూడవ మంగళవారం పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు . ముఖ్యఅతిథిలుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్తా , హైదరాబాద్ ఉప్పల్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ నాగులూరి సుజాత అశోక్ దంపతులు హాజరైన పూజా కార్యక్రమాల్లో బాన్సువాడ పట్టన కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సాయి స్వరూప్ ఇండస్ట్రీస్ (బిర్కూర్) అధినేత కే హనుమాన్లు పద్మ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిమాన్వితమైన శ్రీ కాచారం రేణుక ఎల్లమ్మ తల్లిని ఆషాడ మాసంలో దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని గత మూడు దశాబ్దాలుగా అమ్మవారి సేవలో నిమగ్నమైన ఆలయ వ్యవస్థాపకులు ధార్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గారికి అభినందనలు తెలిపారు. ఈనెల 29న జరగబోయే నాగుల పంచమి బోనాల పండుగ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. కార్యక్రమానంతరం ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త స్వప్న దంపతుల ఆదేశాల మేరకు ఈనెల 29వ తేదీన నాగుల పంచమి సందర్భంగా జరగబోయే శ్రీశ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణము మరియు బోనాల పండుగ మహోత్సవ బ్రోచర్లు. ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్త చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జులగంటి అశోక్ గుప్త, ఈసీఐఎల్ రేణికుంట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త హైదరాబాదుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వై నరేందర్ రెడ్డి సరిత దంపతులు మరియు ఈసీఐఎల్ కు చెందిన వేముల ప్రభాకర్ గౌడ్ - పుష్పలత, ధర్మేంద్ర చారి - స్వప్న దంపతులు, ఉప్పల ప్రవీణ్ కళ్యాణి దంపతులు, దుప్పల దేషారెడ్డి రజిత దంపతులు , మార్కండేయ కమిటీ సభ్యులు పార్వతీ సోమరాజులు, మరియు రఘునాథ పుర వాస్తవ్యులు బెజ్జాల విశ్వనాథం గుప్తా, చంద్రశేఖర్, గిరిపల్లి వాస్తవ్యులు పడకంటి శ్రీనివాస్ గుప్తా, కుమారుడు ప్రేమ్ కుమార్ , యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంకి చెందిన ఐవిఎఫ్ నాయకులు లెన్కలపల్లి శ్రీనివాస్ ఉప్పగల నరసింహులు , వుప్పగల శ్రీనివాస్ వి హరికృష్ణ , శ్రీ సాయి జూనియర్స్ అధినేతలు విష్ణు , రఘునాథ మ్లు సినీ నిర్మాత సామా శ్రీధర్ ప్రశాంతి దంపతులు తదితరులు పాల్గొన్నారు..

# ఇసుక మాఫియాను అరికట్టండి

2004 వాల్టా చట్టం ఉల్లంఘన.

అడుగంటిన భూగర్భ జలాలు ఎండుతున్న పంట పొలాలు

దుఃఖంతో గోడు వెళ్ళబోసుకున్న రైతులు

యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

ఇసుక రవాణాకు పలు షరతులతో కూడిన నిబంధనలు శాంతించిన రైతులు



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్ జూలై 15.**: భూగర్భ జలాలు అడుగంటిపోయి ,పంట పొలాలు ఎండిపోతున్నాయని, ఇసుక మాఫియాను అరికట్టాలని రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. మంగళవారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా లో ధర్మారెడ్డి గూడెం, కంఠం గూడెం, రఘునాథపురం ,నగరం, వెంకటాపురం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు పాల్గొన్నారు.వాల్టా చట్టము 2004 ఉల్లంఘన తద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండిపోతున్నాయని, దుఃఖంతో రైతులు గోడును వెళ్లబోసుకున్నారు. ఇసుక రవాణా నిలుపుదల చేయాలని, మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి వాల్టా చట్టం 2004 అమలుకి అనుకూలంగా,కొన్ని శరతుల తో నిబంధనలు పాటిస్తూ, ఇసుక రవాణా చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ,గ్రామ కార్యదర్శి,పోలీసు అధికారుల సమక్షంలో చెక్ డ్యాం ఇరుప్రక్కల ,పైనా, కింధా, ఎటువంటి నష్టం వాటిల్లకుండా 300 మీటర్ల ధూరం లో ఇసుకను తవ్వేందు కు అధికారులు సూచనలు చేశారు. ట్రాక్టర్ లకు బ్యానర్ లు కట్టుకోవాలని ఉదయం 10:30 నుంచి సాయంత్రం నాలుగున్నర వరకు మాత్రమే ఇసుక అనుమతి ఇవ్వనున్నట్లు తహసిల్దార్ స్పష్టం చేశారు., అందుకు రైతులు శాంతించి ధర్నా విరమించారు. తహసిల్దార్, మునిసిపల్, పోలీసులకు ఇతర సంబంధిత అధికారులకు వినత్ పత్రాలు సమర్పించారు.ద

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన నక్క రాములు గౌడ్



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 7 వార్డులో రాకం యాదమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ మంగళవారం మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు

## రాష్ట్ర స్థాయి ఉత్తమ సహకార సంఘంగా హంగిర్గా సోసైటీ

- నా బార్డు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పది సోసైటీలు ఎంపిక

ఉమ్మడి జిల్లా నుంచి హంగిర్గా సోసైటీకి దక్కిన స్థానం

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన చైర్మన్, సీఈవో



**జూలై 15:తెలంగాణ సేన న్యూస్. :** భైంసా బీ రాష్ట్ర స్థాయి ఉత్తమ సహకార సంఘంగా జిల్లాలోని తానూర్ మండల పరిధిలో గల హంగిర్గా ప్రాథమిక సహకార సంఘం ఎంపికైంది. సహకార సంఘం ఆధ్వర్యంలో రుణాల మంజూరీ, వసూళ్లు, సంఘ నిర్వాహణ వ్యవస్థ తదితర అంశాలన్నింటిలో హంగిర్గా సహకార సంఘం మెరుగైన పని తీరును కనబర్చడం మూలంగా రాష్ట్ర స్థాయిలోనే ఉత్తమ సహకార సంఘంగా ఎంపికైంది. నాబార్డు ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొత్తం 10 సహకార సంఘాలు ఉత్తమ అవార్డు కోసం ఎంపికవ్వగా, ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధి నుంచి హంగిర్గా సహకార సంఘం ఎంపికవడం గమనర్హాం. మంగళవారం హైదరాబాద్ లో నాబార్డు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఉత్తమ సహకార సంఘాలుగా ఎంపికైన 10 సోసైటీ చైర్మన్లు, సీఈవోలకు అవార్డులతో పాటు ప్రశంస పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఇందులో భాగంగానే హంగిర్గా సహకార సంఘ చైర్మన్ నారాయణ్ రావు పటేల్, సీఈవో బాజనోల్ల భూమయ్య లు మంత్రి నాగేశ్వర్ రావు చేతుల మీదుగా ఉత్తమ సహకార సంఘ అవార్డు, ప్రశంస పత్ర పురస్కారాన్ని అందుకున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

ఘనంగా జగ్గయ్యగారి శ్రీనివాస్ గౌరీ దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు జగ్గయ్య గారి శ్రీనివాస్ గౌరీ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సౌజన్యంతో పులిహోర పంపిణీ చేయడం జరిగిందని, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జగ్గయ్య గారి శ్రీనివాస్ గౌరీ దంపతులను శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు భద్రయ్య, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్ కాశీనాథ్, కైలాస ప్రశాంత్,శంకరయ్య, గందె సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# వారికి మళ్లీ ఎందుకీ ఆశలు?



వారికి తెలంగాణపై కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఆశలు కలుగలేదు. ఆశల మాట అట్లుంచండి, ఇటు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదు. ఆ విధమైన సాహసాలు, ఆశలు ఇక్కడ రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలయ్యాయి. ఆయన పాలనను ఏడాది పాటు చూసిన వెనుక రెండవ సంవత్సరం నడుస్తుండగా.

ఇక్కడ రెండవ సంవత్సరం వచ్చేసరికి అటు ఏపీలో చంద్రబాబు తిరిగి అధికారానికి వచ్చి కుదురుకోవటం మొదలైంది. ఆ విధంగా అక్కడి శక్తులకు, ఇక్కడి శక్తులకు కలిసి, రేవంత్ రెడ్డి కాలం తమకు తగిన అదనుగా తోస్తున్నది. దానితో ఇరువురు కలిసి,

తెలంగాణను పరోక్షంగా తమ అదుపులోకి తీసుకునేందుకు వ్యూహరచన చేసి అమలు జరుపుతున్నారు. తెలంగాణలోని చంద్రబాబు అనుకూల మీడియా ఇందులో తన పాత్ర తాను పోషిస్తున్నది. ఇక్కడ ఒక విషయం గుర్తించాలి. ఈ తరహా ఆశలు, వ్యూహాలు చంద్రబాబు వర్గాన్ని కేంద్రంగా చేసుకొని వారి చుట్టూ తిరుగుతున్నవే.

అక్కడి సామాన్య ప్రజలలో ఇటువంటి ఆలోచనలు కనిపించటం లేదు. అట్లాగే, కోస్తాంధ్ర ప్రాంతాన్ని మినహాయిస్తే రాయలసీమ, ఉత్తరాంధ్రలతో పాటు, గోదావరి సీమలోనూ దీనితో మమేకత ఏమీ లేదు. అనగా,

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును ఏ వర్గాలైతే శతవిధాలా వ్యతిరేకించి విఫలమయ్యాయో, తిరిగి వారికే ఈ ఆశలన్న మాట. ఒకసారి ఉద్యమకాలానికి వెళ్లి చూద్దాం. అప్పుడు ఇదే వర్గం తెలంగాణ ఏర్పాటును మనసా వాచా కర్మణా వ్యతిరేకించింది. అందుకు కారణం వారి ప్రయోజనాలని తెలిసిందే గనుక తిరిగి చెప్పుకోనక్కరలేదు. అయితే, వారి తరహా ప్రయోజనాలేవీ లేని ఉత్తరాంధ్ర, గోదావరి, రాయలసీమ వాసులు చివరికి కోస్తాంధ్రకు చెందిన బడుగు బలహీన వర్గాలవారు కూడా ఆ వ్యతిరేకతలో భాగం కాలేదు.

అక్కడ సృష్టి అయిన సమైక్యాంధ్ర ఉద్యమం కేవలం దోపిడీదారులైన ధనిక వర్గాల వారిదని వారికి అవగాహన కలిగింది. కనుకనే ఆ ఉద్యమంలో వారు భాగస్వాములు కాలేదు. అయినా, పాలకులకు, ధనికులకు రకరకాల బలాలు ఉంటాయి గనుక వాటిని ఉపయోగించి కృత్రిమ ఉద్యమపు గాలి బుడగ ఒకటి సృష్టించి, కొద్దికాలం కృత్రిమంగా నడిపారు. ఆ బుడగలోని గాలి త్వరలోనే దిగిపోతూ చివరికి పేలిపోయింది. ఇదంతా నా పర్యటనలలో కండ్లారా చూసిన విషయం. అంతేకాదు. తెలంగాణ ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటని ఆంధ్ర ప్రాంతంలోని వారికి, అంతకన్న ఎక్కువగా అప్పటికే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ జిల్లాలలో నివసిస్తున్న వారికి కొద్ది సంశయాలు ఏమైనా ఉంటే, అవి కేసీఆర్ పాలన మొదలైన స్వల్పకాలంలోనే సమసిపోయాయి.

ఆ సమాచారాలు ఆంధ్ర జిల్లాలకు రోజువారీగా చేరుతుండేవి. దీనంతటిలోని ఒక విశేషం, ఇక్కడి ఆంధ్రులకు, అక్కడి ఆంధ్రులకు కూడా కేసీఆర్ పాలన పట్ల ఆశ్చర్యంతో కూడిన సదభిప్రాయం కలగటం. తమకు కూడా అటువంటి పాలకుడుంటే బాగుండును కదా అనే మాట సర్వ సాధారణంగా మారింది. అప్పటికి కేసీఆర్ మొదటిసారి ప్రభుత్వాన్ని నడుపుతుండగా, ఆంధ్రలో నడుపుతున్న నాయకుడు ఉద్దండునిగా ప్రచారం పొందిన అనుభవజ్ఞుడు.

ఈ విధమైన తేడాల వల్లనే ఆంధ్ర ప్రజలు రెండవ ఎన్నికలో చంద్రబాబును చిత్తుగా ఓడించి తెలంగాణలో కేసీఆర్ పార్టీకి మూకుమ్మడిగా ఓటు వేశారు. మొన్న మూడవసారి సైతం, చంద్రబాబు పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా హైదరాబాద్ ఆంధ్రులంతా కేసీఆర్‌ను బలపరిచారు. ఈ విధమైన ఉద్యమకాలం నేపథ్యాన్ని, వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన్ని సమీక్షిస్తే అర్థమయ్యేదేమిటి? మొదట 1956లో తెలంగాణను ఆక్రమించిన వారు, తర్వాత నుంచి ఒప్పందాలను ఉల్లంఘించినవారు, ఉద్యమాలను అణచివేసినవారు,

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు ఈ ప్రాంతాన్ని అంతర్గత వలసగా మార్చుకొని దోపిడీ చేసినవారు, రాష్ట్రం రాకుండా శతవిధాల ప్రయత్నించినవారు, ఏర్పడిన తర్వాత సైతం విభజన సమస్యలను మిగిల్చి ఇబ్బందులు పెడుతున్నవారు, తమ పూర్వకాలపు అనుచరుడు రేవంత్‌రెడ్డి అసమర్థతను, విధేయతను ఉపయోగించుకుంటూ తెలంగాణను తమ పరోక్ష జాగీరుగా మార్చుకొనజూస్తున్న వారు అందరిదీ ఒకే జాతి, అదే వారసత్వం. మెర్కంటైల్ ఇంపీరియలిజం, భౌగోళిక వలసవాదం, సామ్రాజ్యవాదం, నయా వలసవాదం, ఆర్థిక-సాంకేతిక శాస్త్ర వలసవాదం, తర్వాత ట్రంప్ కాలపు టారిఫ్ వలసవాదం వలె, ఈ వర్గపు దోపిడీదారులు బహు రూపాలలో అవతరిస్తూ జాగీర్లు నడుపజూస్తుంటారు.

కానీ, ఈ వర్గాల వెంట సామాన్య ప్రజలుండరు. ప్రస్తుతం చంద్రబాబు సాగిస్తున్న నయా జాగీర్ చాణక్యంలోనూ తన వెంట ఇక్కడి సామాన్య ఆంధ్రులు గాని, అభివృద్ధినీ, ప్రశాంత జీవనాన్ని, తెలంగాణ ప్రజలతో ప్రేమపూర్వక సంబంధాల కొనసాగుదలను కోరుకునేవారు గానీ లేరు. ఆ విధంగా చంద్రబాబు ఒక ఒంటరి. ఇతరత్రా తన వర్గానికే చెందినప్పటికీ తన వలె ఆలోచించని వారు అనేకులు గనుక ఆ విధంగానూ ఒంటరి.

తనతో చేయి కలిపితే వచ్చేదీ పోయేదీ లేదు గనుక 'చేయి కలిపే చూద్దాము రామా హరీ' అనుకునే సినిమా నట నాయకుని భాగస్వామ్య ప్రయోజనం శూన్యం గనుక అట్లానూ ఒంటరి. తెలంగాణలో చంద్రబాబుతో పొత్తు నిప్పును ముట్టుకోవటమేనని బీజేపీకి తెలుసు గనుక ఆ విధంగానూ ఒంటరి. చివరికి తన వెంట నిజంగా నిలిచేది తన సామంత మీడియా మాత్రమే.

సామ్రాజ్యవాద చరిత్రలోనే కాదు, అంతర్గత వలసల చరిత్రలోనూ ఆసక్తికరమైన పరిస్థితి ఒకటి కనిపిస్తుంది. దోపిడీదారులు తమ ఓటమిని ఓడిన తర్వాత కూడా అంగీకరించరు. ఆ కొత్త స్థితిని స్వీకరించి అందుకు అనుగుణంగా వ్యవహరించరు. తమ దోపిడీ ప్రయత్నాలు సాగిస్తూనే ఉంటారు. అందుకు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తుంటారు. తమ వల్ల కలిగిన, కలుగుతున్న, కలగగల హానిని సదరు ప్రజలు గ్రహించినట్టు, దానిని ఎంతమాత్రం ఆమోదించటం లేదన్నట్టు తెలిసి కూడా తమ ప్రయత్నాలు ఆపరు. చంద్రబాబు విషయమే చూద్దాం.

ఆయన ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించినపుడు, తర్వాత విభజన సమయంలో ఏమేమి చేశారన్న చరిత్ర అందరికీ తెలిసిందే గనుక ఇక్కడ గుర్తుచేయనక్కరలేదు. కాని విభజన చట్టంలో ఉన్న ప్రకారం తెలంగాణకు రావలసిన వాటికి, తర్వాత తను ఐదేండ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సమస్యలు సృష్టించారు. వాటిలో అనేకం ఈ పదకొండేండ్లు గడిచిన తర్వాత కూడా మిగిలే ఉండటాన్ని బట్టి ఆయన స్వభావం ఏమిటో గ్రహించవచ్చు.

అదంతా చాలదన్నట్టు, ఏపీలో మళ్లీ అధికారానికి వచ్చినాక గత ఏడాదిగా కూడా తెలంగాణకు నష్టం కలిగించి తాము లాభపడేందుకు కొత్త విధాలుగా ప్రయత్నిస్తున్నారు. అందుకు సరికొత్త ఉదాహరణ బనకచర్ల.

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కొనసాగుతుండి ఉంటే బనకచర్ల ప్రతిపాదన చేసేందుకైనా చంద్రబాబు సాహసించేవారా? ఆ ప్రతిపాదన వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఎంతటిదో ఆయనకు తెలియనిది కాదు. అయినప్పటికీ ఏ నష్టమూ లేదని నమ్మబలుకుతూ ఆ ప్రతిపాదనను ముందుకు తోసే ప్రయత్నం చేస్తున్నారంటే అందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, పైన అనుకున్నట్టు తెలంగాణలో కేసీఆర్ అధికారంలో లేకపోవటం. రెండు, తన మద్దతుపై ఆధారపడిన కేంద్ర ప్రభుత్వం. మూడు, తనకు సహచరుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ ముఖ్యమంత్రి కావటం. ఇవిగాక మరొక పరిస్థితి కూడా ఆయనకు కలసివస్తున్నట్టు తోస్తున్నది.

అది, కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ఇటువంటి విషయాలపై శ్రద్ధ లేకపోవటం. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఇటువంటి నష్టాలు జరిగితే ప్రజలలో అప్రతిష్ట పాలై తమ పార్టీకి కూడా నష్టం జరుగుతుంది. అటువంటప్పుడు తమ ముఖ్యమంత్రిని కట్టడిచేయాలి. కానీ, ఆ పనిచేయటం లేదు. తమకు కావలసిందల్లా ఇక్కడ అధికారంలో ఉండటం, తద్వారా పలురకాల లాభాలు పొందటం. రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ ముఖ్యులకు కూడా ఇదే పరమ లక్ష్యంగా మారినట్టు కనిపిస్తున్నది. ఇక్కడి పరిస్థితులను ఏఐసీసీ నాయకత్వానికి వివరించి జాగ్రత్తలు చెప్పవలసిన పార్టీ పరిశీలకురాలు ఒక అసమర్థ సజ్జనురాలి వలె రుజువు చేసుకుంటున్నారు.

ఇక్కడి మేధావులు అనబడే వారిలో పలువురు తమ తమ స్వీయ కారణాలతో మౌనదీక్షలు చేస్తున్నారు. చంద్రబాబును ఒక నెగెటివిస్ట్ సూక్ష్మబుద్ధిగా మనం అంగీకరించవలసి ఉంటుంది. పైన వివరించుకున్న పరిస్థితులను సాకల్యంగా సమీక్షించుకున్న ఆయన, తెలంగాణను తన వర్గపు నయాజాగీర్‌గా మార్చుకునేందుకు ఇదే సానుకూల సమయమన్న అంచనాకు వచ్చినట్టు స్పష్టమవుతున్నది. ఎప్పుడైనా ఇటువైపు ఉండే బలహీనతలు అటువైపు బలమవుతాయి.

కానీ, సరిగ్గా ఇక్కడనే చంద్రబాబు, ఆయన వర్గం, వారి మీడియా పెద్ద పొరపాటు చేసింది. కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేకపోయినా ఏ మాత్రం చెక్కుచెదరని సజీవశక్తినీ, క్రియాశీలతనూ, అంతే ముఖ్యంగా తెలంగాణ ప్రజల చైతన్యాన్ని, పోరాట శక్తిని తప్పుగా అంచనా వేశారు.

ఉద్యమకాలంలో వేసిన తప్పుడు అంచనా వంటిదే ఇది కూడా. ఆ నాటి తప్పుడు అంచనా నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఎటువంటి పాఠాలు నేర్చుకోకపోవటం గమనించదగినది. బనకచర్ల అంశం ఉదాహరణకు పేర్కొంటున్నప్పటికీ అటువంటి అజెండాలు, రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నవి, సహకరిస్తున్నవి ఇంకా ఉన్నాయి. ఆయన ఇంకా పాలించే మూడున్నరేండ్లలో మరిన్ని ముందుకు వస్తాయి. అందువల్ల తెలంగాణ ప్రజలు, యువకులు, ఇంకా మిగిలిన మేధావి వర్గాలు నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరం. అలా ఉన్నప్పుడు వారిని ఏ శక్తీ ఎదుర్కొనజాలదు.

# గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు..

# సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### తేనె..

గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

### హెర్బల్ టీలు..

గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి. ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగా పనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడా గొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

### పుదీనా ఆకులు..

పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

# డయేరియాకు నెలవు.. వర్ష రుతువు



రుతువుల్లో మార్పులతో కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి. వానకాలంలో కలుషితమైన నీళ్లు, ఆహారం కారణంగా డయేరియా, కలరా లాంటి వ్యాధులు వ్యాపిస్తుంటాయి. పరిశుభ్రత పాటిస్తుండటం, జీవన ప్రమాణాలు పెరగడంతో కలరా అంతగా ప్రబలడం లేదు. దీనికి భిన్నంగా డయేరియా మాత్రం ఏడాదంతా ప్రబలే అవకాశం ఉన్నా, వర్ష రుతువులో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వానకాలంలో పరిసరాల్లో నీళ్లు నిల్వడం వల్ల ఇన్ఫెక్షన్లు కలిగించే సూక్ష్మక్రిముల పెరుగుదలకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సీజన్‌లో కలుషితమైన నీళ్లు, అపరిశుభ్రమైన ఆహారం కారణంగానే డయేరియా అధికంగా వస్తుంది. దీని బారినపడితే రోజుకు మూడు నాలుగుసార్లకంటే ఎక్కువగా మల విసర్జనకు వెళ్లడం, నీళ్ల విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు డయేరియా రెండు వారాల వరకు పీడిస్తుంది. దీన్ని అక్యూట్ డయేరియా అంటారు. 15 రోజుల కంటే ఎక్కువగా ఉంటే దాన్ని క్రానిక్ (దీర్ఘకాలిక) డయేరియా అని పిలుస్తారు. దీన్ని శరీరంలో మరిన్ని లోలోపలి సమస్యలకు సంకేతంగా భావించాలి. డయేరియా ఇన్ఫెక్షస్, ఇన్‌ఫ్లమేటరీ అని రెండు రకాలు. వైరస్, ప్రొటోజోవా లాంటి సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షస్ డయేరియా బ్యాక్టీరియా కలుగుతుంది. పొట్టలో ఇన్‌ఫ్లమేషన్ వల్ల, కొన్నిసార్లు ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ లాంటి దీర్ఘకాలిక పేగు సంబంధ వ్యాధుల వల్ల ఇన్‌ఫ్లమేటరీ డయేరియా కలుగుతుంది.

### ఎవరికి ముప్పు?

డయేరియా అన్ని వయసుల వారికి వస్తుంది. అయితే, పదేళ్లలోపు పిల్లలు, యాభై ఏళ్లు దాటిన పెద్దల్లో తీవ్రత, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలికంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లు, హెచ్ఐవీ, గుండెజబ్బులు, స్టెరాయిడ్స్ లాంటి ఇమ్యునో సప్రెసివ్ మందులు వాడుతున్న వాళ్లు తీవ్రమైన డయేరియా బారినపడే ప్రమాదం ఉంది. ఇలాంటి వాళ్లలో ఓ మోస్తరు డయేరియా వచ్చినా డీహైడ్రేషన్, జబ్బు పడటం లాంటివి తొందరగా జరిగిపోతుంటాయి. వీరికి సత్వర వైద్య సహాయం అవసరం.

### నివారణ ఇలా..

ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తినే తిండి, తాగే నీళ్ల పట్ల జాగ్రత్తగా ఉండటం వానకాలంలో డయేరియా నివారణకు మేలైన మార్గాలు. ఇంకొన్ని చిట్కాలు కూడా అనుసరించాలి.

బయటి తిండికి, ముఖ్యంగా ఎక్కువ సమయం పాటు నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉండాలి.

కాచిన నీళ్లు, ఫిల్టర్ చేసిన నీళ్లు మాత్రమే తాగాలి.

చల్లటి, నిల్వ ఆహారాల కంటే వేడిగా, తాజాగా ఉన్నవి ఎంచుకోవాలి.

పానీపూరీ లాంటి వీధితిండ్లు అసలే తినకూడదు.

వ్యక్తిగత శుభ్రత, వంటగది పరిశుభ్రత చాలా ముఖ్యం.

చికిత్స పద్ధతులు

డయేరియా చాలావరకు కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుంది. చికిత్సలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవడమే ప్రధాన అంశం. ఓఆర్ఎస్, బటర్‌మిల్క్, ఇతర ఫ్లూయిడ్లను తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. త్వరగా కోలుకుంటారు. డయేరియా ఉన్నప్పుడు ఫైబర్, కొవ్వులు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకపోవడం మంచిది. మామూలు డయేరియాకు అయితే రక్త పరీక్ష, మల పరీక్షల అవసరం ఉండదు. కానీ తీవ్రమైన డయేరియా, ఇతర సమస్యలు ఉన్నప్పుడు ఈ పరీక్షలు అవసరం కావచ్చు.

డాక్టర్ దగ్గరికి ఎప్పుడు?

తీవ్రమైన కడుపునొప్పి

విపరీతమైన జ్వరం

మలం జిగురుగా ఉండటం, రక్తం పడటం

దీర్ఘకాలికంగా వాంతులు

డయేరియా లక్షణాలు 3-4 రోజులైనా తగ్గకుంటే వైద్యుణ్ని సంప్రదించాలి.

# బీట్‌రూట్ ఉడికించినదా? పచ్చిదా?

# ఎలా తింటే.. ఆరోగ్యానికి మంచిదంటే..





దుంప కూరల్లో బీట్‌రూట్ ఒకటి. దీనిని రక్తహీనతతో బాధపడేవారు బీట్‌రూట్ ని తినడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ బీట్‌రూట్‌ను తినే ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అయితే బీట్ రూట్ ని ఎలా తినాలో తెలుసా..! ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ దేనిని తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసా? దీనిని తినే ముందు బీట్ రూట్ ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.. శరీరానికి అవసరమైన పోషకాలు ఇచ్చే కూరగాయలలో బీట్‌రూట్ ఒకటి. దీనిని కోసినప్పుడు ఎర్రగా ఉండి.. చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. అయితే దీనిని తినడానికి ఎవరు అంతగా ఇష్టపడరు. దీన్ని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఫోలేట్, ఐరన్, పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్న దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అయితే ఆరోగ్యానికి బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదో తెలుసా..

### ఉడికించిన బీట్‌రూట్ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌ను ఉడికించి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్ ఉడికించినప్పుడు.. దాని ఫైబర్ మృదువుగా ఉంటుంది. అందువల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. గుండె ఆరోగ్యం, ఆక్సిజన్, కండరాల పనితీరుకు మద్దతు ఇచ్చే పొటాషియం, ఐరెన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు లభించేందుకు బీట్ రూట్ ని ఉడికించడం మంచిది. ఉడికించిన బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన నైట్రేట్లు లభిస్తాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్త ప్రవాహాన్ని పెంచుతుంది.

### పచ్చి బీట్‌రూట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిలోని ఫోలేట్ కణాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌ను పచ్చిగా తినడం వల్ల దాని యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌ల కారణంగా వాపు తగ్గుతుంది.పచ్చి బీట్‌రూట్ చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

### ఉడికించిన బీట్‌రూట్, పచ్చి బీట్‌రూట్: ఆరోగ్యానికి ఏది మంచిది?

ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదనే సందేహం ఉంటే.. పచ్చి బీట్‌రూట్ శరీరానికి విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సహా మరిన్ని పోషకాలను అందిస్తుంది. ఉడికించిన బీట్‌రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు.

## నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అలవాట్లు ఇవే..

# ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు సుమా



ప్రపంచ వ్యాప్తంగా రోజు రోజుకీ క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. క్యాన్సర్ లో అనేక రకాలున్నాయి. వాటిల్లో ఒకటి నోటి క్యాన్సర్. ఇది చాలా ప్రమాదకరమైన వ్యాధి. నోటి క్యాన్సర్ కారణంగా.. పెదవులు, నాలుక, బుగ్గలు, గొంతు కణజాలాలు ప్రభావితమవుతాయి. నోటి క్యాన్సర్ పొగాకుతో పాటు..అనేక ఇతర కారణాల వల్ల కూడా వస్తుందని మీకు తెలుసా? అవును నోటి క్యాన్సర్ ప్రమాదం పెరగడానికి గల కారణాలు ఏమిటి? దాని లక్షణాలు ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం.. నోటి క్యాన్సర్ ని ఓరల్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. పెదవులు, నాలుక, చిగుళ్ళు, బుగ్గల లోపలి భాగం, అంగిలి, గొంతు కణజాలాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి. పొగాకు, సిగరెట్లు దీనికి ప్రధాన కారణాలుగా పరిగణించబడుతున్నాయి. అయితే ఈ వ్యాధి బారిన తక్కువ శ్రద్ధ పెట్టే అనేక ఇతర కారణాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి క్యాన్సర్ ధూమపానంతో పాటు, అనారోగ్యకరమైన జీవనశైలి కూడా కారణమవుతుంది. ఈ రోజు ఏ అలవాట్లు నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి? దీనిని ఎలా గుర్తించాలో తెలుసుకుందాం..

### నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే 5 అలవాట్లు:

**పొగాకు, ధూమపానం:** పొగాకు నమలడం, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్లు కాల్చడం నోటి క్యాన్సర్‌కు అతిపెద్ద కారణాలు. పొగాకులో ఉండే నికోటిన్, క్యాన్సర్ కారక అంశాలు నోటి కణజాలాలను దెబ్బతీస్తాయి. దీనివల్ల క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందుతాయి.

**మద్యం సేవించడం:** ఆల్కహాల్ నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ఆల్కహాల్, పొగాకు రెండింటినీ ఉపయోగించేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**అనారోగ్యకరమైన ఆహారం, పోషక లోపాలు:** పండ్లు, కూరగాయలు తక్కువగా తినడం వల్ల శరీరంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు లోపానికి దారితీస్తాయి. ఎందుకంటే పండ్లు, కూరగాయలు తినడం వలన కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. వీటిని తినక పోవడం వలన శరీరంలో విటమిన్లు లోపం ఏర్పడి.. నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.

**నోటి పరిశుభ్రత నిర్లక్ష్యం:** దంతాలు, నోటిని సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం వల్ల బ్యాక్టీరియా పెరిగి ఇన్ఫెక్షన్ వ్యాపిస్తుంది. ఇది దీర్ఘకాలంలో నోటి క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**ఇన్ఫెక్షన్:** కొన్ని రకాల వైరస్ నోటి క్యాన్సర్‌కు కారణమవుతుంది.ఈ వైరస్ అసురక్షిత శారీరక కలయిక లేదా ఈ వైరస్ సోకిన వ్యక్తితో కలయిక ద్వారా వ్యాపిస్తుంది.

### నోటి క్యాన్సర్ లక్షణాలు ఏమిటి?

నోటిలో లేదా పెదవులపై దీర్ఘకాలికంగా ఉండి నయం కాని పుండు లేదా గడ్డ

నోరు లేదా గొంతులో నిరంతర నొప్పి.

గొంతు లేదా నోటిలో తెలుపు లేదా ఎరుపు దద్దుర్లు.

మింగడానికి లేదా నమలడానికి ఇబ్బంది.

స్వరంలో మార్పు లేదా నిరంతర గొంతు నొప్పి.

నోటి నుంచి రక్తస్రావం లేదా దంతాలు వదులు అవ్వడం

మెడ లేదా దవడలో వాపు.

నోటి క్యాన్సర్ ప్రమాద నివారణకు ఏమి చేయాలంటే

పొగాకు, ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలి.

మద్యం అస్సలు తాగవద్దు. కొద్ది మోతాదులో తాగడం కూడా ఆరోగ్యానికి హానికరం.

సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఇందులో పండ్లు, ఆకుపచ్చ కూరగాయలనుచేర్చుకోవాలి

క్రమం తప్పకుండా దంత పరీక్షలు చేయించుకోవాలి. నోటి పరిశుభ్రతను జాగ్రత్తగా చూసుకోవాలి.

వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్ ను నివారించండి.

## ముఖం లేదా చెట్టు ఈ చిత్రంలో మీరు చూసిందే మీ వ్యక్తిత్వం..తార్కిక వ్యక్తా లేదా భావోద్వేగ వ్యక్తా తెలుసుకోండి..



ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రాలు మెదడుకు పని కల్పించే, తెలివితేటలను పరీక్షించే సరదా ఆట మాత్రమే కాదు. మన వ్యక్తిత్వాన్ని వెల్లడించే ఒక రకమైన వ్యక్తిత్వ పరీక్ష కూడా. ఆప్టికల్ ఇల్యూషన్ పర్సనాలిటీ టెస్ట్‌కు సంబంధించిన అనేక చిత్రాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఒక చిత్రం ఇక్కడ ఉంది. ఈ చిత్రంలో మీరు ముఖం లేదా చెట్టును చూస్తున్నారో దాని ఆధారంగా మీరు భావోద్వేగానికి లోనయ్యే వ్యక్తి కాదా అనేది తెలుసుకోండి.. సంఖ్యాశాస్త్రం, జ్యోతిష్యం మాత్రమే కాదు ఆప్టికల్ ఇల్యూషన్ పిక్చర్స్, సాముద్రిక శాస్త్రం, ముక్కు ఆకారం, పాదాల ఆకారం, శరీర ఆకారం వంటి వివిధ వ్యక్తిత్వ పరీక్షలు కూడా మనిషి జీవితాన్ని, రహస్య వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడానికి మీకు సహాయపడతాయి. మీరు కూడా అలాంటి వ్యక్తిత్వ పరీక్షల ద్వారా అంతర్ముఖత్వం, బహిర్ముఖత్వం, కోపం, ప్రశాంతత మొదలైన మీ రహస్య లక్షణాలను తెలుసుకోవచ్చు. అదేవిధంగా నేటి వ్యక్తిత్వ పరీక్షలో భాగంగా వైరల్ అవుతున్న ఆప్టికల్ ఇల్యూషన్ పిక్చర్ ఆధారం మీరు ఎటువంటి వారో తెలుసుకోవచ్చు. ఇందులో చెట్టు లేదా ముఖం ఆధారంగా మీరు సహజమైన వ్యక్తినా లేదా భావోద్వేగ వ్యక్తినా అనేది తెలుసుకోండి.. ఈ చిత్రం మీ గురించి మీకు తెలియజేస్తుంది వైరల్‌గా మారిన ఈ ప్రత్యేకమైన ఆప్టికల్ ఇల్యూషన్ ఫోటోలో రెండు అంశాలు ఉన్నాయి. అందులో ఒక చెట్టు, ఒకటి మనిషి ముఖం. మీరు ఈ చిత్రంలో మొదట దేనిని చూస్తారో అదే మీ వ్యక్త్విత్వం.. అంటే మీరు మొదట చూసిన చిత్రం ద్వారా మీరు తార్కిక వ్యక్తినా లేదా భావోద్వేగ వ్యక్తినా అనేది తెలియజేస్తుంది.

**చెట్టు:** ఈ చిత్రంలో మీరు మొదట చెట్టును చూసినట్లయితే.. మీరు ప్రతి చిన్న విషయంపైన శ్రద్ధ చూపే వ్యక్తి. అంతేకాదు మీరు వాస్తవంలో జీవించే తార్కిక వ్యక్తి అని అర్థం. మీరు భావోద్వేగాల కంటే వాస్తవాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు. ఈ మనస్తత్వం సాంకేతిక, విశ్లేషణాత్మక, ఆచరణాత్మక వాతావరణాలలో బాగా పనిచేయడానికి మీకు సహాయపడుతుంది. వీరు అన్ని విషయాలలో సత్యానికి విలువ ఇస్తారు. మీరు చెప్పే హేతుబద్ధమైన సలహా కారణంగా ఇతరుల దృష్టిలో నమ్మదగిన వ్యక్తిగా కనిపిస్తారు.

**ముఖం:** ఈ ప్రత్యేకమైన ఆప్టికల్ భ్రమ చిత్రంలో మీరు మొదట ఒక ముఖాన్ని చూస్తే.. మీరు భావోద్వేగ వ్యక్తి అని అర్థం. వీరు ఇతరుల భావాలకు విలువ ఇస్తారు. వీరు సమస్యలను ఎలా పరిష్కరిస్తారో, ఆలోచనలను ఎలా కమ్యూనికేట్ చేస్తారో లేదా ఇతరులను ఎలా అర్థం చేసుకుంటారో అనే విషయంపై సృజనాత్మకత ప్రధాన పాత్ర పోషిస్తుంది. వీరు ఇతరులను ప్రేమిస్తారు. సానుభూతితో అర్థం చేసుకుంటారు. ఇతరుల భావాలకు విలువ ఇస్తారు. వీరు చాలా సున్నితమైన మనస్కులు.

# చిన్నగా ఉందనుకోకండి.. వర్షకాలంలో బోడకాకరతో బోలెడు లాభాలు!











బోడ కాకరకాయ తెలియని వారు ఎవరుంటారు చెప్పండి. వీటితో కర్రీ వండితే ఉండే టేస్ట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకర కర్రీతో రుచి మాత్రమే కాదండోయ్, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. కాగా, వర్షాకాలంలో బోడకాకర కాయ తినడం వలన ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.

బోడ కాకర కాయను కూరగాయల్లోనే కింగ్ అంటారు. ఎందుకంటే చికెన్, మటన్‌లో లభించనన్ని పోషకాలు ఇందులో లభిస్తాయి. అందుకే చాలా మంది బోడ కాకర కాయ తినాలని చెబుతుంటారు. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఇవి ఎక్కువగా లభిస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో బోడ కాకర తినడం వలన వైరల్ ఇన్ఫెక్షన్స్ దరి చేరవంట. ఇందులో అన్నిరకాల విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ ఈ కాకరను మీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతుంటారు.

బోడ కాకరలో శరీరానికి కావాల్సిన అనేక పోషకాలు లభిస్తాయి. విటమిన్స్,అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్పరస్, ఇవన్నీ ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా వీటిని తినాలంటారు. అదే విధంగా డయాబెటీస్ ఉన్న వారు వర్షాకాలంలో బోడ కాకర కాయను తినడం వల ఇది రక్తంలోని చక్కర స్థాయిలను నియంత్రిస్తుందంట. ఇందులో గ్లైసెమిక్ ఎక్కువగా ఉండటం వలన ఇది డయాబెటీస్ రోగులకు చాలా మేలు చేస్తుందంట.

అదేవిధంగా బోడకాకరలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. అలాగే ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్పరస్ వంటివి ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందు వలన బోడ కాకరను తినడం వలన క్యాన్సర్ వంటి సమస్యలు దరి చేరవంట. అంతే కాకుండా ఇది రక్త పోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె సమస్యలు రాకుండా చేస్తుందంట.

అలాగే బోడ కాకరలో విటమిన్ సి, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందువలన ఇది ఎముకల బలానికి చాలా మంచిది. అలాగే దీనిని వర్షాకాలంలో తినడం వలన వైరల్ ఇన్ఫెక్షన్స్, జలుబు, దగ్గు , వైరల్ ఫీవర్స్ నుంచి రక్షణ కలిపిస్తుందంట. అంతే కాకుండా బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటం వలన ఇది రక్తపోటు సమస్యతో బాధపడే వారికి మంచి ఔషధం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

బరువు తగ్గాలి అనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిదంట. దీనిని ప్రతి రోజూ తినడం వలన ఇది బరువును నియంత్రిస్తుందంట. ఎందుకంటే? బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. అందువలన దీనిని ప్రతి తీరోజూ తీసుకుంటే, ఇది కడుపు నిండిన భావన కలిగి అధిక ఆకలిని నియంత్రిస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.

## హైదరాబాదీలకు గుడ్ న్యూస్..

# నైట్ సఫారీ మళ్లీ షురూ!



హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమైంది. కేంద్ర జూ అథారిటీ ఆఫ్ ఇండియా జూలలో నైట్ సఫారీ (రాత్రి పూట సఫారీ)పై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేయడంతో, హైదరాబాద్ జూలో కూడా దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఇంకా ప్రాథమిక దశలో ఉన్నప్పటికీ, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు ఒక కొత్త అనుభవాన్ని అందించబోతోంది. కేంద్ర జూ అథారిటీ ఆఫ్ ఇండియా జూలలో నైట్ సఫారీ (రాత్రి పూట సఫారీ) పై నిషేధాన్ని ఎత్తివేయడంతో, హైదరాబాద్ జూలో కూడా దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇంకా ప్రాథమిక దశలో ఉంది, కానీ త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

### వివరాలివే..

**ప్రారంభం:** ఈ నైట్ సఫారీ వచ్చే ఏడాదిలోగా అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. సమయం: రాత్రి 6:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల **వరకు ప్రత్యేకత:** రాత్రిపూట చురుకుగా ఉండే జంతువులను (నిశాచర జాతులు) ఈ సఫారీలో చూడవచ్చు.

### నెహ్రూ జూ పార్క్ గురించి

హైదరాబాద్‌లోని బహదూర్‌పురా దగ్గర మిర్ ఆలం ట్యాంక్ పక్కన నెహ్రూ జూ పార్క్ ఉంది. దీనిని 1963 అక్టోబర్ 6న ప్రారంభించారు. దీని నిర్మాణం 1959 అక్టోబర్ 26న మొదలై నాలుగు సంవత్సరాలు పట్టింది. ఈ జూ పార్క్ 200 సంవత్సరాల క్రితం 24 తోరణాలతో నిర్మించిన మిర్ ఆలం ట్యాంక్ బండ్ పక్కన ఉంది.

### ఏమేం ఉన్నాయంటే..

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో మొత్తం 2,240 జంతువులు నివసిస్తున్నాయి. వీటిలో 55 జాతులకు చెందిన 664 క్షీరదాలు, 97 జాతుల నుండి 1,227 పక్షులు, 38 జాతుల 341 సరీసృపాలు, 2 జాతులకు చెందిన 8 ఉభయచరాలు ఉన్నాయి. ఈ జూ సహజ వాతావరణం నివాస, వలస పక్షులను కూడా ఆకర్షిస్తుంది. నైట్ సఫారీ ప్రారంభం జంతుప్రేమికులకు, సందర్శకులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందిస్తుందని ఆశిస్తున్నారు.

## ఇవి ట్యాబ్లెట్స్ కాదు.. ప్రాణాలు తీసే కిల్లర్స్..

# చీటీకిమాటికి వేసుకుంటే ఇక అంతే

ఆరోగ్య నిపుణులు మందులను ఎక్కువగా, వైద్యులను సంప్రదించకుండా వాడమని ఎవరూ సిఫారసు చేయరు. కానీ ఇప్పటికీ ప్రజలు స్వీట్లలా నొప్పి నివారణ మందులను తీసుకుంటున్నారు. అయితే ఇది మీ కాలేయాన్ని దెబ్బతీస్తుందని.. క్రమంగా శరీరం మొత్తం ప్రభావితం అవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు శరీరంలోని ఏ భాగంలోనైనా నొప్పి రావడం సాధారణం.. కొంత సమయం తర్వాత అది దానంతట అదే నయమవుతుంది. ఎందుకంటే ఈ నొప్పి సాధారణంగా తప్పుడు నిద్ర భంగిమ, ఆహారపు అలవాట్లు, జీవనశైలి అలవాట్లు, ఒత్తిడి వంటి వాటి వల్ల వస్తుంది. కానీ నేటి కాలంలో ప్రజలు తలనొప్పి, ఋతు నొప్పి లేదా చిన్న శరీర నొప్పి వచ్చినప్పుడు వెంటనే మందుల దుకాణం నుంచి నొప్పి నివారణ (పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్స్) మందులు కొని వెంటనే వేసుకుంటారు.. కానీ ఈ అలవాటు క్రమంగా మీ కాలేయాన్ని దెబ్బతీస్తుందని మీకు తెలుసా..? అవును పెయిన్ కిల్లర్స్.. ప్రాణాలు తీసే కిల్లర్స్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్కులర్ సర్జన్ వెరికోస్ వెయిన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ సుమిత్ కపాడియా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పెయిన్ కిల్లర్స్ ప్రమాదం గురించి హెచ్చరించారు. నొప్పి నివారణ మాత్ర క్రమంగా అలవాటుగా మారినప్పుడు, కాలేయం దానికి మూల్యం చెల్లించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు. కానీ మీ కాలేయం పూర్తిగా దెబ్బతినే వరకు ఎలాంటి హెచ్చరికలు ఇవ్వదు.. అది ఆగిపోయే వరకు నిశ్శబ్దంగా పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో, నొప్పి నివారణ మందులు మీ కాలేయాన్ని నెమ్మదిగా ఎలా దెబ్బతీస్తాయో, అది కూడా ఎటువంటి లక్షణాలు లేకుండా.. ఎలా హాని తలపెడతాయి.. అనే విషయాలను తెలుసుకోండి..



### కాలేయానికి సైలెంట్ కిల్లర్ 'పెయిన్ కిల్లర్ మాత్రలు'.. ఎందుకంటే..

మీరు సూచించిన మోతాదు కంటే కొంచెం ఎక్కువ మందు తీసుకుంటే.. అది కాలేయానికి చాలా హానికరం. ముఖ్యంగా పారాసెటమాల్ అధిక మోతాదు మీ కాలేయానికి ప్రమాదకరం. క్రమం తప్పకుండా నొప్పి నివారణ మందులు తీసుకోవడం వల్ల కాలేయ ఎంజైమ్‌లు పెరిగే ప్రమాదం పెరుగుతుంది. దీనివల్ల లక్షణాలు లేకపోయినా కాలేయం దెబ్బతింటుంది. ఇబుప్రోఫెన్ వంటి లు కాలేయ వాపును పెంచుతాయి.. కొవ్వు కాలేయాన్ని (ఫ్యాటీ లివర్) మరింత దిగజార్చుతాయి.. దీని ఫలితంగా కాలేయ వైఫల్యం, మార్పిడి జరగవచ్చు. ఆల్కహాల్ తాగిన తర్వాత పెయిన్ కిల్లర్ (నొప్పి నివారిణి) తీసుకుంటే, ఇది సాధారణంగా హ్యాంగోవర్ వల్ల వచ్చే తలనొప్పికి ఉపయోగించబడుతుంది. ఇది మీకు రిలాక్స్‌గా అనిపించవచ్చు కానీ ఇది కాలేయానికి విషపూరిత కలయిక..

వైద్యుడి సలహా లేకుండా ఎక్కువ కాలం మందు తీసుకుంటే, కాలేయం శాశ్వతంగా దెబ్బతింటుంది.

మందులు కాలేయానికి హాని కలిగించకుండా ఉండాలంటే ఏమి చేయాలి?

నిజంగా అవసరమైనప్పుడు మాత్రమే ఔషధం తీసుకోండి

సూచించిన మొత్తం కంటే ఎక్కువ మోతాదును ఎప్పుడూ తీసుకోకండి

పదే పదే తీసుకుంటుంటే వైద్యుడిని సంప్రదించండి.

# డయాబెటిస్‌కు క్యారెట్లు



నారింజ రంగులో ఉండే క్యారెట్లను వండుకోవడమే కాదు, పచ్చివిగానే కరకరా నమిలేస్తాం. వీటివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనేది తెలిసిన విషయమే. అయితే, క్యారెట్లు మధుమేహానికి మందుగా కూడా పనికిరావచ్చు అంటున్నది ఓ తాజా అధ్యయనం. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ డెన్మార్క్‌కు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం జరిపారు. క్యారెట్లలో ఉండే ఓ రెండు పదార్థాలు పొట్టలో ఉండే బ్యాక్టీరియాను పెంపొందించడంలో కీలకంగా వ్యవహరిస్తాయని వాళ్లు కనుగొన్నారు. క్యారెట్లు రక్తంలో చక్కెర స్థాయులను క్రమబద్ధీకరించడంలో దోహదపడతాయని వెల్లడించారు. జంతువులు, ఎలుకల మీద ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో క్యారెట్లు తిన్నవాటి పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరిగిందని తేలింది. మనుషుల మీద ఇంకా అధ్యయనం నిర్వహించాల్సి ఉంది. ముందుముందు మధుమేహానికి క్యారెట్లు ఖర్చులేని చికిత్సగా పనికిరావచ్చని వాళ్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 16 - 07 - 2025

## భారతీయుల కోసం భారీ ఆఫర్ ప్రకటించిన ఎలాన్ మస్క్..! 48 శాతం తగ్గింపుతో చౌవకా..



ఎలాన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ భారతదేశంలో తన ప్రీమియం చందాల ధరలను గణనీయంగా తగ్గించింది. మొబైల్ వినియోగదారులకు 48 శాతం వరకు, వెబ్ వినియోగదారులకు 34 శాతం వరకు తగ్గింపులు లభిస్తున్నాయి. ప్రాథమిక చందా ధరలు కూడా తగ్గాయి. భారతీయుల కోసం ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ భారీ ఆఫర్‌ను ప్రకటించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ భారతదేశంలోని తన వినియోగదారులకు సబ్‌స్క్రిప్షన్ ఫీజులను గణనీయంగా తగ్గించిందని నివేదికలు సూచిస్తున్నాయి. సోసిలా మీడియా ప్లాట్‌ఫామ్ 48 శాతం వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. దాని పోర్టల్‌లోని అప్డేట్ ప్రకారం.. మొబైల్ యాప్ వినియోగదారులకు ప్రీమియం ఖాతా సబ్‌స్క్రిప్షన్ ఫీజును దాదాపు 48 శాతం తగ్గించారు. ఈ డిస్కౌంట్ నెలవారీగా ఖర్చును రూ.900 నుండి రూ.470కి తగ్గించింది. అదనంగా వెబ్ ఖాతాలకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఫీజు దాదాపు 34 శాతం తగ్గింది, రూ.650 నుండి రూ.427కి మారింది. ప్రీమియం, ప్రీమియం-ప్లస్ సేవల సబ్‌స్క్రైబర్లు వారి పేరు లేదా %×ఊ% పక్కన చెక్‌మార్క్‌ను అందుకుంటారు. యాప్ స్టోర్‌లు విధించే అదనపు రుసుముల కారణంగా మొబైల్ యాప్ సబ్‌స్క్రిప్షన్ ధర రూ.470 ఎక్కువగా ఉందని గమనించబడింది. ప్రాథమిక సబ్‌స్క్రైబర్‌ల కోసం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రుసుములో 30 శాతం తగ్గింపు కూడా ఉంది, ఇది రూ.243.75 నుండి రూ.170కి తగ్గించబడింది. ప్రాథమిక ఖాతాదారులు పోస్ట్‌లను సవరించడానికి, పొడవైన పోస్ట్‌లను వ్రాయడానికి, నేపథ్య వీడియో ప్లేబ్యాక్‌ను ప్రారంభించడానికి, వీడియోలను డౌన్‌లోడ్ చేయడానికి అనుమతించే లక్షణాలను ఆనందిస్తారు. ప్రాథమిక ఖాతాలకు వార్షిక చందా రుసుము దాదాపు 34 శాతం తగ్గింది. గతంలో రూ.2,590.48గా ఉన్న దీని ధర ఇప్పుడు రూ.1,700గా ఉంది. ఎక్స్ ఖాతాలకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పుడు వెబ్ వినియోగదారులకు 26 శాతం తక్కువ రేటుతో రూ.2,570కి అందుబాటులో ఉంది. గతంలో ఇది రూ.3,470గా ఉండేది. ప్రీమియం ప్లస్ ఖాతాలు ఉన్న వినియోగదారులు ప్రకటన రహిత అనుభవాన్ని, కథనాలను వ్రాయగల సామర్థ్యాన్ని 4తో ను ఆస్వాదించవచ్చు. చివరగా, ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ మొబైల్ వెర్షన్ ధర ఇప్పుడు రూ. 3,000గా ఉంది. ఇంతకుముందు దాదాపు రూ. 5,100గా ఉండేది.

## భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు.. ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో %ూఖీ% టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా %ూఖీ% భారతదేశానికి తీసుకువస్తోంది. మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. దీని ముందు భాగంలో లతో కూడిన ట్విన్ హెడ్‌లైట్లు, పొడవైన ఫ్లైస్క్రీన్, ఓపెన్ హ్యాండిల్‌బార్ ఉన్నాయి. సైడ్ ప్రొఫైల్‌లో తక్కువ బాడీవర్క్, ఎక్స్‌పోజ్డ్ ఇంజిన్, కాంపాక్ట్ సీటు ఉన్నాయి.

**అద్భుతమైన ఫీచర్స్:** ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ %ూదీ% వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది రైడ్ డేటా, నోటిఫికేషన్‌లు, కంట్రోల్ సిస్టమ్ ఉంటుంది. ఇది మొబైల్ స్క్రీన్ మిర్రరింగ్ సౌకర్యాన్ని కలిగి ఉంటుంది. తద్వారా నావిగేషన్, కాల్స్, మ్యూజిక్‌ను నియంత్రించవచ్చు. %ఖూదీ% ఛార్జింగ్ పోర్ట్ కూడా అందుబాటులో ఉంటుంది.

**శక్తివంతమైన ఇంజిన్**

ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు. మోటోహాస్ ఇండియా మొదట ఢిల్లీ, పూణే, బెంగళూరు, అహ్మదాబాద్, గోవా, కొల్హాపూర్, సాంగ్లి వంటి ముఖ్య నగరాల్లో మోబ్‌స్టర్ అమ్మకాలను ప్రారంభించి, తరువాత ఇతర నగరాలకు విస్తరిస్తుంది. రాబోయే కొన్ని నెలల్లో ఈ లాంచ్ జరుగుతుందని భావిస్తున్నారు. ఈ స్కూటర్ ఒక ప్రత్యేక విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది రాబోయే హీరో జూమ్ 160, కొత్త అప్రిలియా 175, యమహా ఏరోక్స్ 155 వంటి ప్రీమియం స్కూటర్లతో పోటీ పడనుంది.

## బంగారం మెరుపులు..వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే..?!



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

# ఆధార్ అప్‌డేట్ 2025.. మొబైల్ నంబర్, అడ్రస్, స్పెల్లింగ్ మార్చండిలా!




ఆధార్ కార్డులో వివరాలు సరిచేసుకోవడం ఇప్పుడు మరింత సులభం. మీ పేరులో అక్షర దోషం ఉన్నా, మొబైల్ నంబర్ మారినా, చిరునామా మార్చుకోవాలన్నా.. 2025 నాటికి ఈ ప్రక్రియ చాలా సరళమైంది. ఆన్‌లైన్‌లో గానీ, దగ్గర్లోని ఆధార్ కేంద్రంలో గానీ ఈ మార్పులు చేసుకోవచ్చు.

బ్యాంకింగ్, ప్రభుత్వ పథకాలు వంటి ముఖ్యమైన సేవలకు ఆధార్ వివరాలు పక్కాగా ఉండడం తప్పనిసరి. మీ ఆధార్ వివరాలు వేగంగా, ఇబ్బందులు లేకుండా ఎలా అప్‌డేట్ చేసుకోవాలో ఇక్కడ వివరిస్తున్నాం. కొన్ని పెద్ద మార్పులు లేదా దిద్దుబాట్ల కోసం, ముఖ్యంగా బయోమెట్రిక్స్‌కు సంబంధించిన వాటికి, లేదా మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో రిజిస్టర్ కాకపోతే, ఆధార్ నమోదు కేంద్రం లేదా ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించడం తప్పనిసరి. ఏ అప్‌డేట్ అభ్యర్థనకైనా అసలు సహాయక పత్రాలను వెంట తీసుకెళ్లండి.

**ఆధార్ కార్డులో చిరునామా మార్చండి ఇలా (ఆన్‌లైన్‌లో):** మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో అనుసంధానమై ఉంటే, చిరునామా మార్పు సులభం.

1: వెబ్‌సైట్‌లోకి వెళ్ళండి. అధికారిక వెబ్‌సైట్‌కువెళ్ళండి. మీ 12 అంకెల ఆధార్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేసి, రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు వచ్చిన తో లాగిన్ అవ్వండి.

2: 'అడ్రస్ అప్‌డేట్' ఎంచుకోండి. లాగిన్ అయ్యాక, డాష్‌బోర్డ్‌లో 'అడ్రస్ అప్‌డేట్' ఆప్షన్ క్లిక్ చేయండి.

3: ఆన్‌లైన్ అప్‌డేట్ మొదలుపెట్టండి. ఆ తర్వాతి పేజీలో 'అప్‌డేట్ ఆధార్ ఆన్‌లైన్' బటన్ నొక్కండి.

4: మార్గదర్శకాలు చదవండి. చూపించిన మార్గదర్శకాలను జాగ్రత్తగా చదివి, 'ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆధార్' నొక్కండి.

5: 'అడ్రస్' ఎంపిక చేసుకోండి. ఇచ్చిన ఆప్షన్ల నుండి 'అడ్రస్'ను ఎంచుకుని, మళ్ళీ 'ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆధార్' క్లిక్ చేయండి.

6: కొత్త చిరునామా వివరాలు, రుజువు అప్‌లోడ్ చేయండి. మీ ప్రస్తుత చిరునామా వివరాలు కనిపిస్తాయి. కిందకు స్క్రోల్ చేసి, కొత్త వివరాలు ఎంటర్ చేయండి. 'కేర్ ఆఫ్' ఫీల్డ్‌లో (తల్లిదండ్రులు/జీవిత భాగస్వామి పేరు) సహా కొత్త చిరునామా, సంబంధిత పోస్ట్ ఆఫీస్ వివరాలు నింపండి. ఆమోదయోగ్యమైన అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్‌ను డ్రాప్‌డౌన్ లిస్ట్ నుండి ఎంచుకుని, దాని స్పష్టమైన స్కాన్ కాపీని అప్‌లోడ్ చేయండి. ఆపై 'నెక్ట్స్' నొక్కండి.

7: వివరాలు సరిచూసి, డబ్బు చెల్లించండి. మీరు అప్‌డేట్ చేసిన వివరాలు కనిపిస్తాయి. అన్ని వివరాలు సరిచూసుకోండి. సరిగ్గా ఉంటే, రూ. 50 చెల్లించి ప్రక్రియను పూర్తి చేయండి. ఈ రుసుము తిరిగి ఇవ్వరు.

**ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ మార్చండి ఇలా:** 2025 జూలై నాటికి, ఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పు పూర్తిగా ఆన్‌లైన్‌లో సాధ్యపడదు. దీనికి బయోమెట్రిక్ వెరిఫికేషన్ అవసరం. మీరు ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాలి. అయితే, అపాయింట్‌మెంట్ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు.

1: వెబ్‌సైట్‌కు వెళ్ళండి. అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్ళి, మీకు నచ్చిన భాషను ఎంచుకోండి.

2: అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి. "మై ఆధార్" విభాగంలోకి వెళ్ళి, "గెట్ ఆధార్"పై క్లిక్ చేసి, ఆపై "బుక్ యాన్ అపాయింట్‌మెంట్"ను ఎంచుకోండి.

3: నగరం/ప్రాంతం ఎంచుకోండి. సెర్చ్ బార్‌లో మీ నగరం లేదా ప్రాంతం ఎంటర్ చేసి, "ప్రొసీడ్ టు బుక్ అపాయింట్‌మెంట్" బటన్ నొక్కండి.

4: జనరేట్ చేయండి. యాక్టివ్‌గా ఉన్న మొబైల్ నంబర్ (ఇది మీ రిజిస్టర్డ్ నంబర్ కానవసరం లేదు) మరియు స్క్రీన్‌పై చూపిన క్యాప్చా కోడ్‌ను ఇవ్వండి. ఆపై "జనరేట్ " నొక్కండి.

5: వెరిఫై చేయండి. మీకు వచ్చినని ఇచ్చిన చోట ఎంటర్ చేసి, ముందుకు వెళ్ళడానికి "వెరిఫై " క్లిక్ చేయండి.

6: వివరాలు నింపండి. మీ ఆధార్‌లో ఉన్న విధంగా అవసరమైన వివరాలను ఫామ్‌లో నింపండి:

**12 అంకెల ఆధార్ నంబర్**
**పూర్తి పేరు (ఆధార్‌లో ఉన్నట్లుగా)**
**పుట్టిన తేదీ**
**అవసరమైన సేవ రకం**
**రాష్ట్రం, నగరం**
**మీరు కోరుకునే ఆధార్ సేవా కేంద్రం**

7: మొబైల్ నంబర్ అప్‌డేట్ సర్వీస్ ఎంచుకోండి. అందుబాటులో ఉన్న సేవల నుండి మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడాన్ని ఎంచుకోండి.

8: తేదీ, సమయం ఎంచుకోండి. "నెక్స్ట్" క్లిక్ చేసి, అపాయింట్‌మెంట్ కోసం మీకు నచ్చిన తేదీ, సమయాన్ని ఎంచుకోండి.

9: బుకింగ్ నిర్ధారించండి. మీరు ఎంటర్ చేసిన అన్ని వివరాలను జాగ్రత్తగా చూసుకోండి. అన్ని సరిగ్గా ఉంటే, బుకింగ్‌ను పూర్తి చేయడానికి "సబ్మిట్" క్లిక్ చేయండి.

10: ఆధార్ సేవా కేంద్రానికి వెళ్ళండి. ఎంచుకున్న రోజున, మీ అపాయింట్‌మెంట్ ప్రకారం ఆధార్ సేవా కేంద్రానికి వెళ్ళి, మీ వంతు కోసం వేచి ఉండండి.

11: బయోమెట్రిక్ వెరిఫికేషన్. మీ మొబైల్ నంబర్‌కు మార్పులు చేయడానికి ముందు అధికారి మీ గుర్తింపును బయోమెట్రిక్ వెరిఫికేషన్ ద్వారా ధృవీకరిస్తారు.

12: రుసుము చెల్లించి రసీదు పొందండి. అప్‌డేట్‌ను పూర్తి చేయడానికి రూ. 50 రుసుము చెల్లించండి. మీకు (అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్) ఉన్న ఒక రసీదు వస్తుంది. ఈ నంబర్ ఉపయోగించి మీ మొబైల్ నంబర్ అప్‌డేట్ స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయవచ్చు.

ఆధార్ కార్డులో అక్షర దోషాలు సరిచేయండి ఇలా: మీ పేరులో అక్షర దోషాలను ఆన్‌లైన్‌లో సరిచేసుకోవచ్చు, మీ మొబైల్ నంబర్ రిజిస్టర్ అయి ఉంటే ఇది సాధ్యం. అయితే, ముఖ్యమైన పేరు మార్పులకు లేదా ఆన్‌లైన్ అప్‌డేట్‌లు సాధ్యం కానప్పుడు, ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించడం మంచిది.

1: అప్‌డేట్ పోర్టల్‌ను సందర్శించండి. అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లి, ఆధార్ సెల్ఫ్-సర్వీస్ అప్‌డేట్ విభాగాన్ని తెరవండి.

2: మీ ఖాతాలోకి లాగిన్ అవ్వండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ఉపయోగించి లాగిన్ అవ్వండి. మీ ఫోన్‌కు వచ్చిన ని ఎంటర్ చేసి మీ గుర్తింపును ధృవీకరించండి.

3: అప్‌డేట్ అభ్యర్థనను ప్రారంభించండి. మీ ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో మార్చడానికి అనుమతించే ఆప్షన్ క్లిక్ చేయండి.

4: సవరించాల్సిన సమాచారాన్ని ఎంచుకోండి. మీరు అప్‌డేట్ చేయాలనుకుంటున్న నిర్దిష్ట ఫీల్డ్‌ను ఎంచుకోండి ఉదాహరణకు, పేరులో అక్షర దోషాన్ని సరిచేయడం.

5: సరైన వివరాలను ఇవ్వండి. మీరు మీ ఆధార్‌లో ఎలా కనిపించాలనుకుంటున్నారో సరిచేసిన సమాచారాన్ని అలానే ఎంటర్ చేయండి.

6: సహాయక పత్రాలను అప్‌లోడ్ చేయండి. మీరు అభ్యర్థిస్తున్న మార్పులకు మద్దతు ఇచ్చే చెల్లుబాటు అయ్యే పత్రాలను (ఉదాహరణకు, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, సరైన స్పెల్లింగ్ ఉన్న ఓటరు అటాచ్ చేయండి.

7: సరిచూసి నిర్ధారించండి. మీరు ఎంటర్ చేసిన అన్ని వివరాలను మళ్ళీ సరిచూసుకోండి. సరిచూసిన తర్వాత, మీ అభ్యర్థనను ప్రాసెసింగ్ కోసం సబ్మిట్ చేయండి. ఈ అప్‌డేట్ కోసం ఆన్‌లైన్‌లో రూ. 50 రుసుము చెల్లించాల్సి రావచ్చు.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రెడిట్ కార్డ్ ఇదే.. ఖర్చు లిమిట్ తెలిస్తే షాకవుతారు!




నేటి కాలంలో క్రెడిట్ కార్డులు నిత్య జీవితంలో ఒక అంతర్భాగంగా మారిపోయాయి. ఉద్యోగులు ఒకటి కన్నా ఎక్కువ కార్డులు వాడడం సర్వసాధారణం. సినిమా టికెట్లు, రివార్డ్ పాయింట్లు, ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ వంటి అనేక ప్రయోజనాల కోసం చాలా మంది వీటిని ఇష్టపడతారు. అయితే, సరైన పద్ధతిలో వాడకపోతే ఇవి ఆర్థికంగా తలనొప్పిగా మారే ప్రమాదం కూడా ఉంది. కానీ, మీకు తెలుసా... ప్రస్తుతం క్రెడిట్ కార్డులు ఎంతగా ప్రాచుర్యం పొందాయో మనందరికీ తెలుసు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన అత్యంత ప్రత్యేకమైన ఒక క్రెడిట్ కార్డ్ ఉంది. అది అందరికీ అందుబాటులో ఉండదు, కేవలం ఆహ్వానం ద్వారా మాత్రమే లభిస్తుంది.

అదే అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్. ఇది కేవలం కొద్దిమంది అత్యంత సంపన్న వ్యక్తులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇంతకీ ఆ కార్డు ఏంటి? దాని ప్రత్యేకతలు, షాకింగ్ ఖర్చు పరిమితి ఏంటో తెలుసుకుందాం.

### అమెక్స్ బ్లాక్ కార్డ్ ఎందుకు అంత ప్రత్యేకం?

**ప్రత్యేక ఆహ్వానం ద్వారా మాత్రమే:** ఈ కార్డును పొందడం అంత సులువు కాదు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంక్ ప్రత్యేక ఆహ్వానం ద్వారా మాత్రమే దీనిని జారీ చేస్తుంది. ఈ ఆహ్వానం అత్యంత ధనవంతులకు మాత్రమే వెళుతుంది.

**పరిమిత సంఖ్యలో జారీ:** ప్రపంచవ్యాప్తంగా కేవలం లక్ష మందికి మాత్రమే ఈ కార్డును జారీ చేశారు. భారతదేశంలో, మీడియా నివేదికల ప్రకారం, సుమారు 200 మంది వద్ద మాత్రమే ఈ కార్డు ఉంది. ఈ కార్డును 2013లో భారతదేశంలో కూడా విడుదల చేశారు.

**అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్ ప్రయోజనాలు:** ఈ ప్రీమియం కార్డ్ హోల్డర్‌లు ఎన్నో ప్రత్యేకమైన ప్రయోజనాలను పొందుతారు, వాటిలో కొన్ని

**ఫైన్ డైనింగ్:** ప్రపంచంలోని అత్యుత్తమ రెస్టారెంట్‌లలో ప్రత్యేక ప్రవేశం మరియు రిజర్వేషన్లు.

**లగ్జరీ వసతి:** విలాసవంతమైన హోటళ్ళలో ప్రత్యేక ప్రయోజనాలు, అప్‌గ్రేడ్‌లు ప్రత్యేక సేవలు.

**ప్రైవేట్ ఎయిర్ ట్రావెల్:** ప్రైవేట్ జెట్ ఛార్టర్ ఎంపికలు ప్రత్యేక విమానయాన ప్రయోజనాలు.

**విమానాశ్రయ సేవలు:** ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లోని 1400 విమానాశ్రయాలలో వేగవంతమైన విఐపి సేవలు లభిస్తాయి.

**వ్యక్తిగత కన్సియర్జ్:** కార్డ్ హోల్డర్‌ల కోసం వ్యక్తిగత కన్సియర్జ్ సేవలు అందుబాటులో ఉంటాయి, ఇది ప్రయాణ ఏర్పాట్లు, ఈవెంట్ టికెట్లు మరియు మరెన్నో విషయాలలో సహాయపడుతుంది.

**అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్ ఖర్చు పరిమితి:** ఈ కార్డుకు ఉన్న ఖర్చు పరిమితి నిజంగా షాకింగ్! ఈ కార్డును పొందిన వారికి రూ. 10 కోట్ల వరకు ఖర్చు పరిమితి ఉంటుంది. దీనిని బట్టి ఈ కార్డు ఎంత ప్రీమియం అనేది అర్థం చేసుకోవచ్చు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంక్ అత్యంత సంపన్నులకు మాత్రమే ఈ ఆహ్వానాలను పంపుతుంది కాబట్టి, వారి ఖర్చు సామర్థ్యాన్ని బట్టి ఈ పరిమితిని నిర్ణయిస్తుంది. అమెక్స్ బ్లాక్ కార్డ్ కేవలం ఆర్థిక స్థితికి మాత్రమే కాకుండా, ఒక ప్రత్యేకమైన జీవనశైలికి కూడా ప్రతీక. ఇది కేవలం ఒక క్రెడిట్ కార్డ్ కాదు, ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వాటిలో ఒకటిగా పరిగణించబడుతుంది.

# ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలో తెలుసా?




ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి..

ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు.

**ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్:**

ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ https://voterportal.eci.gov.in% ýñ<' %https://old.eci.gov.in/e-epic కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

**డిజిటల్ ఇ- ఎపిక్ ఓటర్ ఐడి కార్డ్ డౌన్‌లోడ్**

ఇప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీని పూరించండి. అలాగే ఓటర్ కార్డ్‌ని డౌన్‌లోడ్ చేసుకునే ఎంపికపై క్లిక్ చేయండి. మీరు డౌన్‌లోడ్ పై క్లిక్ చేస్తే, ఓటరు కార్డు ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది.

**చిరునామా మార్చడానికి..**

ఈ డిజిటల్ ఓటరు గుర్తింపు కార్డు సహాయంతో డూప్లికేట్ ఐడీ కార్డును తయారు చేసుకోవచ్చు. ఇది మాత్రమే కాదు, మీరు మీ చిరునామాను మార్చడానికి కూడా దీన్ని ఉపయోగించవచ్చు. మీరు పోర్టల్‌లో నేరుగా ఆన్‌లైన్‌లో చిరునామా మార్పు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీ వివరాలను అప్‌డేట్ చేసినప్పుడు, మీరు సరైన ఓటర్ కార్డును కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రంపై స్టే.. పిటీషన్ విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం



న్యూఢిల్లీ: ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం రిలీజ్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ స్టేను సవాల్ చేస్తూ ఇవాళ చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అత్యవసరంగా తమ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని కోరారు. అయితే ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. బుధవారం లేదా మరుసటి రోజు.. ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం స్టేపై విచారణ జరపనున్నట్లు జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్యా బగ్చీతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. ఉదయ్‌పూర్ ఫైల్స్:కన్నయ్య లాల్ టేలర్ మర్డర్ టైటిల్‌తో ఈనెల 11వ తేదీన సినిమాను రిలీజ్ చేయాలని భావించారు. వాస్తవానికి ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ సర్టిఫికేట్ వచ్చింది. కానీ ఆ ఫిల్మ్‌ను ప్రదర్శించరాదు అని ఢిల్లీ హైకోర్టు రిలీజ్‌పై స్టే ఇచ్చింది. సినిమాను పర్మనెంట్‌గా బ్యాన్ చేయాలని కోరుతూ కొందరు అభ్యరిస్తున్నారని, దీనిపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రాన్ని రిలీజ్ చేయకుండా స్టే ఇస్తున్నామని ఢిల్లీ హైకోర్టు జూలై 10వ తేదీన కోర్టులో పేర్కొన్నది. సమాజంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేయాలని హైకోర్టు అభిప్రాయపడింది. జామియత్ ఉలామా ఇ హింద్ అధ్యక్షుడు, దారుల్ ఉలూమ్ దియోబాండ్ ప్రిన్సిపాల్ మౌలానా అర్షద్ మదాని ఫిల్మ్‌పై బ్యాన్ విధించాలని తన పిటీషన్‌లో కోరాడు. జూన్ 26వ తేదీన రిలీజైన ట్రైలర్‌లో అభ్యంతరకరమైన డైలాగ్‌లు ఉన్నాయని పిటీషన్‌లో పేర్కొన్నాడు. పిటీషనర్ల కోసం జూలై 9న చిత్రాన్ని ప్రదర్శించాలని హైకోర్టు తన తీర్పులో నిర్మాతలను ఆదేశించింది. ఉదయ్‌పూర్‌కు చెందిన టేలర్ కన్నయ్య లాల్‌ను 2022 జూన్‌లో మర్డర్ చేశారు. మొహమ్మద్ రియాజ్, మొహమ్మద్ గౌస్ ఆ హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ నేత నుపుర్ శర్మ చేసిన వ్యాఖ్యలకు చెందిన అంశాన్ని కన్నయ్య లాల్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన నేపథ్యంలో అతన్ని హతమార్చారు. ఎన్ఐఏ పోలీసులు ఈ కేసు విచారిస్తున్నారు. యూఏపీఏ కింద నిందితులపై కేసు పెట్టారు. జైపూర్‌లోని ఎన్ఐఏ కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నది.




# కిరణ్ అబ్బవరం బర్త్ డే స్పెషల్ .. అంచనాలు పెంచిన గ్లింప్స్

టాలీవుడ్‌లో హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన సినిమాలు చేస్తున్న హీరో కిరణ్ అబ్బవరం. రాజావారు రాణిగారు సినిమాతో తెలుగుతెరకు పరిచయం అయిన ఈ కుర్ర హీరో మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఆ తరువాత ఏడాదికి నాలుగైదు సినిమాలు రిలీజ్ చేయడం మొదలుపెట్టాడు. అయితే కిరణ్ సినిమాల్లో కొత్తదనం లేదని ప్రేక్షకులు పలు విమర్శలు చేశారు. దాంతో తాను చేసిన తప్పేంటో తెలుసుకున్న కిరణ్ ఒక ఏడాది గ్యాప్ తీసుకొని.. లుక్, కథ అన్ని మార్చి క సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడంతో కిరణ్ వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటికే – ర్యాంప్ సినిమా సెట్స్ మీద ఉండగా.. ఇటీవల మరో సినిమాను ప్రకటించాడు. . రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు బేబీ డైరెక్టర్ సాయి రాజేష్ కథను అందిస్తున్నాడు. ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకు చెన్నై లవ్ స్టోరీ అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఇందులో గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ఒక చిన్న గ్లింప్స్ విడుదల కాగా, ఆ గ్లింప్స్ తోనే మణిశర్మ సినిమాపై అంచనాలు పెంచాడు. ఇక ఈ రోజు కిరణ్ అబ్బవరం బర్త్ డే సందర్భంగా కె ర్యాంప్ సినిమాకి సంబంధించి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇందులో కిరణ్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ చూస్తుంటే మూవీ మంచి హిట్ సాధించడం ఖాయం అంటున్నారు. గ్లింప్స్ ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది.

# సినీ ఇండస్ట్రీలో మరో విషాదం..! అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు..



వెండితెరను ఏలిన అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సరోజాదేవి తుదిశ్వాస విడిచారు. ఎన్టీఆర్, ఎంజీఆర్, ఏఎన్నార్‌తో నటించారామె.. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళం, హిందీ భాషల్లో 200 సినిమాలకుపైగా సరోజాదేవి నటించి మెప్పించారు. 1938 జనవరి 7న సరోజాదేవి జన్మించారు. సరోజా దేవి 1955లో 'మహాకవి కాళిదాస' చిత్రం ద్వారా నటనా రంగ ప్రవేశం చేసింది. ఆ సమయంలో ఆమెకు 17 సంవత్సరాలు. పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలు సరోజాదేవిని వరించాయి. బడిపంతులు, భూకైలాస్, సీతారామ కల్యాణం, కష్టసుఖాలు వంటి సూపర్‌హిట్ సినిమాల్లో ఆమె నటించారు. జగదేకవీరుని కథ, ఇంటికి దీపం ఇల్లాలే, పవిత్ర ప్రేమ, శ్రీకృష్ణార్జున యుద్ధము, దానవీర శూర కర్ణ, ఆత్మబలం వంటి సినిమాలతో ఆమె ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. సరోజాదేవి మరణం పై టాలీవుడ్ సెలబ్రెటీలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సరోజాదేవి 1967లో హర్షను వివాహం చేసుకుంది. ఆమె భర్త 1986లో మరణించారు. ఇప్పుడు సరోజాదేవి అంత్యక్రియలు ఆమె భర్త హర్ష సమాధి పక్కనే జరగనున్నాయి.సరోజాదేవికు 87 సంవత్సరాలు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సరోజా దేవి కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతోంది. ఆమె ఆరున్నర దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో ఉన్నారు.



# ఆ సినిమా కోసం కేవలం పది రోజుల్లో పది కిలోల బరువు తగ్గిన శింబు

తమిళ సినీ పరిశ్రమలో తన టాలెంట్‌తో ఎంతగానో ఆకట్టుకుంటున్న నటుడు శిలంబరసన్ అలియాస్ శింబు. కొన్నేళ్ల క్రితం వరకూ వ్యక్తిగత వివాదాలతో, కెరీర్ లో అంతగా ఎదగలేకపోయాడు. ఇప్పుడు మాత్రం తన దృష్టి అంతా సినిమాలపై ఉంచుతూ చాలా డెడికేషన్‌తో వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నాడు. తాజాగా శింబు, పేరున్న దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నాడు. గతంలో ధనుష్‌తో కలిసి వడ చెన్నై వంటి కల్ట్ క్లాసిక్‌ను తెరకెక్కించిన వెట్రిమారన్, అదే బ్యాక్‌డ్రాప్‌తో శింబు కోసం కొత్త కథను సిద్ధం చేశాడు. ఈ సినిమా కోసం వెట్రిమారన్, వడ చెన్నై రైట్స్‌ను కూడా ధనుష్ నుంచి అధికారికంగా తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఆసక్తికర అంశం ఏంటంటే, ఈ సినిమాలోని పాత్ర కోసం శింబు కేవలం 10 రోజుల్లో 10 కిలోల బరువు తగ్గాడు! ఇప్పటికే 'థగ్ లైఫ్'లో నాజూకు లుక్‌లో కనిపించిన శింబు, ఇప్పుడు వెట్రిమారన్ సినిమాలో మరింత బక్కగా కనిపించనున్నాడట. పాత్ర డిమాండ్ చేయడంతో శింబు కష్టపడి బరువు తగ్గాడు. శింబు బరువు సినిమాలోని పాత్రల కోసం తరచుగా మారుతూనే ఉంటుంది. కొన్ని పాత్రల కోసం బరువు పెరిగితే, మరికొన్నింటి కోసం బరువు తగ్గుతాడు. ఉదాహరణకు, 'మానాడు' సినిమా కోసం దాదాపు 30 కేజీల బరువు తగ్గాడు. మరొక సినిమా కోసం 13 కేజీలు తగ్గినట్టు సమాచారం.. అయితే, కొన్ని పాత్రల కోసం బరువు పెరిగే అవసరం కూడా ఉంటుంది, ఉదాహరణకు, 'అన్బానవన్ అసరాదవన్ అడంగదవన్' సినిమాలో ఒక వృద్ధుడి పాత్ర కోసం బరువు పెరిగారు. ఇప్పుడు వెట్రిమారన్ సినిమా కోసం ఏకంగా 10 కేజీల బరువు తగ్గాడు. చిత్రంలో శింబు పాత్ర అత్యంత నేచురల్‌గా ఉంటుందట. ఇంతకుముందు 'వడ చెన్నై 2' ధనుష్‌తో చేయాలని భావించిన వెట్రిమారన్, అది కుదరకపోవడంతో కొత్త కథను తీసుకుని, శింబుతో సినిమాను తెరకెక్కించబోతున్నాడు. ఇందులో మరో విశేషం ఏంటంటే, 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించనున్నాడు. ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుండగా, సెట్స్‌పైకి ఈ నెలాఖరులోపే వెళ్లే అవకాశం ఉంది. వచ్చే ఏడాది వేసవిలో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.



# కుందనపు బొమ్మలా రెజీనా..

అందాల ముద్దుగుమ్మ రెజీనా కసాండ్రా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే, పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఈ బ్యూటీ తాజాగా, నులక మంచంతో బ్రౌన్ కలర్ లంగావోనీలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇవి అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. బ్యూటీ రెజీనా కసాండ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. 2012లో శివ మనసులో శృతి సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుని, సైమా ఉత్తమ తొలి చిత్ర నటిగా అవార్డు అందుకుంది. ఇక ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరు ఫిదా అయిపోయారు. అంతలా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు చాలా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. దీంతో రెజీనా, రోటీన్ లవ్ స్టోరీ, పిల్లానువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, పవర్, వంటి చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా పిల్లా నువ్వు లేని జీవితం మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక తెలుగులో సందీప్ కిషన్‌తో పలు సినిమాలు చేసింది. అయితే ఈ క్రమంలోనే ఈ బ్యూటీ ఈ హీరోతో ప్రేమలో ఉన్నట్లు అనేక వార్తలు వచ్చాయి. కానీ వీటన్నింటిని సందీప్ కిషన్ కొట్టిపారేస్తూ.. తాము మంచి స్నేహితులం అంటూ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రూమర్స్ మాత్రం ఆగడం లేదు. రెజీనా కసాండ్రా ప్రస్తుతం తెలుగులో ఎక్కువ సినిమాలు చేయకపోయినప్పటికీ, కోలీవుడ్‌లో మాత్రం వరసగా ఆఫర్స్ అందుకుంటూ బిజీగా గడుపుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బుల్లితెర డ్యాన్స్ షో ఢీలో జడ్జ్‌గా వ్యవహరిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్రౌన్ కలర్ లంగావోనీలో, నులక మంచం వద్ద అందంగా పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332